జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 21 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 166 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:06 AM , సూర్యాస్తమయం : 06:38 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

**నేడు విచారణ చేపట్టనున్న ఉన్నత న్యాయస్థానం**

హైదరాబాద్,ఆగష్టు20(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై కెసిఆర్ పిటిషన్‌ను హైకోర్టు విచారణక స్వీకరించింది. కమిషన్ నివేదికను రద్దు చేయాలని మాజీ

మిగతా1 2లో..

## ఫలించిన తెలంగాణ ఎంపీల పోరాటం

- 50వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- ఎంపీలను అభినందించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,ఆగస్ట్20(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై

మిగతా 2లో..

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

- హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు
- అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల
- మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం
- మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపన

రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు.



హైదరాబాద్,ఆగస్ట్20(ప్రజాజ్యోతి): రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగు వారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు.

మిగతా 2లో..



## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

**ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు**

న్యూఢిల్లీ,ఆగష్టు20(ప్రజాజ్యోతి): ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళు లర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని

మిగతా 12లో..

## తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం

- కీలకమైన బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టిన అమిత్ షా
- బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు
- ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన
- ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్
- లోక్‌సభలో బిల్లు ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి



న్యూఢిల్లీ,ఆగష్టు20(ప్రజాజ్యోతి): తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం కలిగించేలా.. కీలకమైన బిల్లును అమిత్ షా లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. అయితే బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు ఆందోళన చేశారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన చేశారు. నేరారోపణలు ఎదుర్కొంటూ అరెరెస్టయి వరుసగా 30 రోజుల పాటు- జైల్లో ఉంటే ప్రధాని మంత్రి

మిగతా 12లో..



## సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

**త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం**

**మంత్రి పొంగులేటి వెల్లడి**

హైదరాబాద్,ఆగష్టు20(ప్రజాజ్యోతి): సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.. సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. హైకోర్టు తాజా నిర్ణయంతో ఇప్పటికే పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఊరట లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది.

మిగతా 2లో..

## హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

**ఏవి సొల్యూషన్స్, ఐఐటి క్యాపిటల్స్ పేరుతో బురిడీ**

**సుమారు 850 కోట్లు వసూలు చేసినట్లు గుర్తింపు**

హైదరాబాద్,ఆగష్టు20(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం వెలుగుచూసింది. మాదాపూర్‌లో ఆధారంగా పనిచేసిన ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో పెట్టుబడిదారులను మోసగించిన ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం ప్రకారం, 3200 మందికి పైగా బాధితుల నుండి సుమారు 850 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు- అధికారులు గుర్తించారు. పెట్టుబడులు అన్నీ సురక్షితంగా ఉంటాయని, స్టాక్ మార్కెట్‌లో పెట్టితే అధిక లాభాలు వస్తాయని మాయమాటలు చెప్పి డిపాజిటర్లను ఆకర్షించారు. పెట్టుబడిదారుల నుండి సేకరించిన

మిగతా 2లో..




## కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

- ఎరువుల కోసం మళ్లీ క్యూలు కట్టారు
- కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు
- ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి
- కేసీఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,ఆగష్టు20(ప్రజాజ్యోతి) :పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది.

మిగతా 2లో..

## సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

**సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన**

న్యూఢిల్లీ,ఆగస్ట్20 జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో,

మిగతా 12లో..

## మేడారం జాతరకు 150 కోట్లు మంజూరు

హైదరాబాద్,ఆగష్టు20(ప్రజాజ్యోతి): మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు- మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతరకు ఏర్పాట్లు- చేయనున్నట్లు- అధికారులు వెల్లడించారు.

మిగతా 12లో..

## కృష్ణ, గోదావరి ప్రాజక్టులకు జలకళ

- సాగర్ వద్ద 26 గేట్లు ఎత్తివేత
- భద్రాచలం వద్ద ప్రమాదస్థాయిలో గోదావరి
- భద్రాచలం వద్ద ఒకటో నంబర్ హెచ్చరిక
- నిజాంసాగర్ 16 గేట్లు ఎత్తివేత
- కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం ఉధృతి



హైదరాబాద్,ఆగష్టు20(ప్రజాజ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో జలాశయాలక జలకళ వచ్చింది. దాదాపుగా అన్ని జలాశయాలు నిండుకుండలా మారాయి. కృష్ణా, గోదావరిలకు వకదపోటు వస్తోంది శ్రీశైలం జలాశయం నుంచి నాగార్జునసాగర్‌కు వరద పోటెత్తుతోంది. ఈ సీజన్‌లో సాగర్‌కు 4.10 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో రావడం ఇదే తొలిసారి. దీంతో అధికారులు 26 గేట్లను 10 అడుగుల మేర పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం కూడా ఇదే మొదటిసారి. గడిచిన మూడు రోజుల నుంచి వరద ప్రవాహం పెరగడంతో నాగార్జున సాగర్ నీటిమట్టం అంతకంతకు పెరుగుతోంది. సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం

మిగతా 2లో..

## తెలంగాణలో మద్యం దుకాణాలకు టెండర్లు

హైదరాబాద్,ఆగష్టు20(ప్రజాజ్యోతి): తెలంగాణలో మద్యం దుకాణాల ఆశావాహులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుకు ఆబ్కారీ శాఖ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే, దరఖాస్తుల ఫీజు కూడా భారీగా పెంచేసింది. దరఖాస్తు పీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచినట్లు- పేర్కొంది. వచ్చే రెండేండ్ల కాల పరిమితి 2025 డిసెంబర్ నుంచి 27 నవంబర్ వరకుకి కి సంబంధించి లాటరీ పద్దతి ద్వారా మద్యం దుకాణాల లైసెన్సులను ఎంపిక చేయనుంది. మద్యం దుకాణాల కేటాయింపులో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించనుంది. మద్యం దుకాణాలకు 6 శ్లాబ్‌లలో ఎ-కై-÷-సజ్‌శాఖ లైసెన్స్‌లు జారీ చేయనుంది.

## కూకట్‌పల్లిలో ఎకరా 70 కోట్లు

**7.8 ఎకరాల భూమిని దక్కించుకున్న గోద్రెజ్**

**హౌసింగ్ బోర్డుకు రూ 547 కోట్ల మేర ఆదాయం**

హైదరాబాద్,ఆగష్టు20(ప్రజాజ్యోతి): హైదరాబాద్ పరిసరాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి మరింత ఉత్తేజం కల్గించేలా , ఈరంగంలో పెట్టుబడులు పెట్టడానికి అనేక సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ప్రతిష్టాత్మకమైన గోద్రేజ్ ప్రాపర్టీస్, అరబిందో రియాల్టీ, ప్రెస్టీజ్ ఎస్టెట్స్ , అశోక బిల్డర్ సంస్థలు కూకట్ పల్లి హౌజింగ్ బోర్డు కాలనీ లో 7.8 ఎకరాల విస్తీర్ణంలోని భూమిని కొనుగోలు చేయడానికి పోటీ పడ్డాయి. హౌజింగ్ బోర్డు బుధవారం నాడు పారదర్శకంగా ఈ - వేలం ద్వారా ఈ భూములను విక్రయించింది. ఈ భూమిని ఎకరం రూ.70 కోట్ల ధరతో ఈ భూములను గోద్రేజ్ సంస్థ ముందుకు కొనుగోలు చేసింది. గోద్రేజ్ సంస్థ ప్రవేశం ద్వారా హైదరాబాద్ పరిసరాల్లో రియల్టీ రంగం మంచి జోరందుకుని, పురోభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందని అంటున్నారు. హై-టె-క్ సిటికి సమీపంలో ఉన్న ఈ ప్రాంతంలో ఇప్పటికే అనేక సంస్థలకు చెందిన బహుళ అంతస్థుల భవనాలు ఉండగా, తాజాగా గోద్రేజ్ ఆధ్వర్యంలో మరో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు రానున్నది. కూకట్ పల్లిలోని 7.80 ఎకరాల భూములను ఈ-వేలం ద్వారా విక్రయించడానికి హౌసింగ్ బోర్డు గత నెలలో

మిగతా 12లో..

# సంపాదకీయం

## పేదలపక్షపాతి.. జస్టిస్ సుదర్శన్ రెడ్డి

ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఏకగీవ్రంగా ఎంపిక చేయడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. బలాబలాలు గమనిస్తే ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం లాంఛనమే కానుంది. ఎందుకంటే ఎన్‌డిఎ కూటమికి తగినంత బలం ఉంది. అయితే ఇక్కడ అభ్యర్థుల గుణగణాలు, వారి వ్యక్తిత్వం పరిశీలిస్తే ఇద్దరూ వజ్రం తునకలే. వారివారి రంగాల్లో వారు తమ నిజాయితీతో బతుకుతున్న వారే. ఇప్పటివరకు 16 ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్‌దయాళ్‌శర్మలు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టాయి. ప్రధానమంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2017లో తొలిసారి జరిగిన ఎన్నికలో అధికారపార్టీ అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడుపైన ప్రతిపక్షాలు గోపాలకృష్ణ గాంధీని నిలబెట్టాయి. 2022లో జరిగిన ఎన్నికలో జగదీప్‌ధన్‌ఖడ్‌పై కర్ణాటకకు చెందిన మార్గరెట్ అల్వాను రంగంలోకి దింపాయి. ఇప్పుడు తెలంగాణకు చెందిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ మూడు ఎన్నికల్లో ప్రతిపక్షాల నుంచి దక్షిణాదివారే అభ్యర్థులు కావడం విశేషం.ఈ పోటీ ఎలా ఉన్నా..ఎవరు గెలిచినా విభిన్న వ్యక్తిత్వాల కలిగిన ఇద్దరు వ్యక్తుల గుణగణాలను తెలుసుకునే అవకాశం కలిగింది.ప్రధానంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయ కోవిదుడు. నిక్కచ్చిగా,నిర్మొహమాటంగా ఉండే వ్యక్తి. ఆయన సుప్రీం న్యాయమూర్తిగా ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తే ఇది అర్థం అవుతుంది. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి దేశంలో పేరొందిన ప్రగతిశీల న్యాయకోవిదుడు. ఆయన సుదీర్ఘ కాలం న్యాయ వ్యవస్థలో ఎన్నో హోదాల్లో పనిచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం ధైర్యంగా పోరాడారు. అంకుమించి పేదల పక్షపాతిగా పేరుంది. ఆయన రాసిన తీర్పులను చదివితే పేదలకు అనుకూలంగా ఎలా వ్యవహరించారు, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఎలా రక్షించారన్నది తెలుస్తుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యనాయుడు తర్వాత పోటీ చేస్తున్న రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నిలవనున్నారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి 1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా చేరారు. హైదరాబాద్ సిటీ-సివిల్‌కోర్టు, హైకోర్టుల్లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 1988-90 మధ్య హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 1990లో సుమారు ఆరు నెలలపాటు- కేంద్ర ప్రభుత్వం తరపున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గానూ పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి న్యాయ సలహాదారుగా, స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబరు 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2007 జనవరి 12 నుంచి 2011 జులై 7 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. ఆనాటి గోవా సిఎం పణిక్కర్ ఏరికోరి సుదర్శన్ రెడ్డిని లోకాయుక్తకు నియమించారు. ఓ రకంగా సుదర్శన్ రెడ్డి నిజాయితీ కారణంగానే ఈ పదవి దక్కింది. ప్రస్తుతం ఐఏఎంసీ శాశ్వత ట్రస్టీగా, బీసీ కులగణన అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మానవ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు కీలక తీర్పులు వెలువరిం చారు. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్రవాదులను ఎదుర్కోవడానికి ఏర్పడిన సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పు ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన లక్ష్యంగా ఈ తీర్పు వెలువరించారు. ఆర్మీ వైద్య కళాశాలలో పదవీ విరమణ పొందిన సైనికులు, సైనిక సిబ్బంది వితంతువుల పిల్లలకు అడ్మిషన్‌లు నిరాకరించడం చెల్లదని, దీనివల్ల అణగారిన వర్గాలకు న్యాయం జరగదన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షిం చడంలో భాగంగా... న్యాయమూర్తులపై ఆరోపణలతో వచ్చే ప్రజాప్రయోజన పిటిషన్‌లను అనుమతించ రాదని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి నేతృత్వం వహిస్తూ అసైన్డ్ భూసేకరణపై కీలకమైన తీర్పు వెలువరించారు. అసైన్డ్ భూములకు భూసేకరణ చట్టం కింద చట్టబద్ధమైన పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించిపోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. గెలుపోట ములతో నిమిత్తం లేకుండా ఈ పోటీని సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు- కనపడుతోంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో నిజాయితీతో నడిచిన న్యాయకోవిదుడు. సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలా వాటిని తప్పుపట్టారు. సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందేనని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తిరిగి రప్పించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక నేరస్థులపై ప్రభుత్వం మెతకగా వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. వారిపై దర్యాప్తు చేసేందుకు సిట్‌ను నియమించాలని ఆదేశించారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లను ఆదివాసీలతోనే తుదముట్టించేందుకు ఏర్పర్చిన సల్వాజుడుంను రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సంచలన తీర్పు ఇచ్చారు. సామాన్యులను, ముఖ్యంగా చదువు రాని అమాయక ఆదివాసీ యువతను హింసాకాండకు పాల్పడేందుకు ప్రోత్సహించకూడదని, ఇలాంటి అనైతిక మార్గాలను రాజ్యాంగ విలువలు అనుమతించ బోవని ఆయన విస్పష్టీకరించారు. మొత్తంగా ఇప్పుడుసుదర్శన్ రెడ్డి వ్యక్తిత్వం, అతని తీర్పుల గురించి ప్రజలు తెలుసుకునే అవకాశం వచ్చింది. ఓ రకంగా ఇది సుదర్శన్ రెడ్డ ఔన్నత్యాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చే ఎన్నికగా చూడాలి.

## కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

మొదటిపేజీ తరువాయి..

చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.

## హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ- నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు- పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు..

ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ- చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్టాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె- బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు..

నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు- చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

## కృష్ణ, గోదావరి ప్రాజక్టులకు జలకళ



మొదటిపేజీ తరువాయి..

590 అడుగులు కాగా.. ప్రస్తుతం 584.80 అడుగులుగా నమోదైంది. నీటి నిల్వ సామర్థం 312.0450 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 294.8580 టీఎంసీలుగా ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో పాటు- తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఉదయం 8 గంటలకు గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరుకుంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద పెరగడంతో భద్రాచలం కల్యాణకట్ట వరకు నీరు వచ్చి చేరింది.



నీటిలోకి ఎవరూ వెళ్లకుండా గజ ఈతగాళ్లు, లాంచీలను ఏర్పాటు- చేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరం వద్ద వరద ప్రవాహం కొనసాగుతోంది. భారీ వర్షాలతోపాటు- ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తడంతో కాళేశ్వరం పుష్కర ఘాట్ల వద్ద గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో కాళేశ్వరం వద్ద నీటిమట్టం 12.41 మీటర్లకు చేరుకుంది. మరోవైపు పుష్కర ఘాట్ మెట్ల వద్ద ఏర్పాటు- చేసిన జ్ఞానదీపాలు.. కొంతవరకు నీటిలో మునిగి బాహుబలి సినిమాలోని దృశ్యాన్ని తలపిస్తున్నాయి. త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహం అధికంగా ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇక్కడ 12.41 మీటర్ల మేర ప్రవాహం కొనసాగుతోంది. జ్ఞాన సరస్వతి, సాధారణ పుష్కర ఘాట్ల మెట్లపై నుంచి వరద ప్రవహిస్తోంది. త్రివేణి సంగమం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో వరద ప్రవాహం ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో 16 గేట్లను పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నట్లు- నీటిపారుదల శాఖ ఈఈ సాలోమన్ తెలిపారు. బుధవారం సాయంత్రానికి ఎగువ ప్రాంతాల నుంచి సాగర్‌లోకి 71,200 క్యూసెక్కుల వరద వచ్చి చేరడంతో 12, 16, 20 గేట్లు-, 7, 8, 1 గేట్లను ఎత్తి 1,00600 క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలోకి వదులుతున్నట్లు- చెప్పారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు (17.802 టీ-ఎంసీలు) కాగా.. ప్రస్తుతం 1403 అడుగులు (15.612 టీ-ఎంసీలు)గా నమోదు అయినట్లు- అధికారులు తెలిపారు. భద్రాచలం వద్ద గోదావరి ఉగ్ర రూపం దాల్చుతుంది. మొదట ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటి నీటి ప్రవాహం ఉంది. ప్రస్తుతం అక్కడ 43.5 అడుగుల నీటిమట్టం నమోదైంది. తెలంగాణాలోని లక్ష్మీ బ్యారేజ్ నుంచి 9.04 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో భద్రాచలానికి ఇన్ ఎ÷-లో పెరిగింది. దీంతో ప్రతి అరగంటకు అక్కడ ప్రవాహం పెరుగుతోంది. దీనికి తోడు ప్రాణహిత నుంచి వరద నీరు భారీగా చేరడంతో ఉధృతంగా మారింది. ఇదే సమయంలో ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద నీటి ప్రవాహం స్థిరంగా ఉంది. ప్రస్తుతం కాటన్ బ్యారేజ్ వద్ద 9.90 అడుగుల నీటి మట్టం నమోదైంది. బ్యారేజీకి చెందిన 175 గేట్లు- పైకి లేపి సముద్రంలోకి 7.40 లక్షల క్యూసెక్కులని విడుదల చేస్తున్నారు. సాయంత్రానికి కాటన్ బ్యారేజ్ వద్ద కూడా నీటి ప్రవాహం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద వరద పోటెత్తింది. ఇక్కడ 12.41 మీటర్ల మేర ప్రవాహం కొనసాగుతోంది. జ్ఞాన సరస్వతి, సాధారణ పుష్కర ఘాట్ల మెట్లపై నుంచి వరద ప్రవహిస్తోంది. త్రివేణి సంగమం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో వరద ప్రవాహం ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్ నియామకం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషన్లలో పేర్కొన్నారు.

## ఫలించిన తెలంగాణ ఎంపీల పోరాటం

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

## సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

మొదటిపేజీ తరువాయి..

ఆ తర్వాత సాదా బైనామాలపై స్టే విధించింది హైకోర్టు. సాదా బైనామాల అంశంపై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు స్టే ఎత్తేస్తూ తీర్పు వెల్లడించింది. ఆర్ ఓ ఆర్ చట్టంలో సాదా బైనామా అంశాన్ని పొందుపర్చక పోవడంతో.. సుమారు తొమ్మిదిన్నర లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగులో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.ఇప్పుడు సాదాబైనామాలపై ఉన్న స్టే ఎత్తేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకోవడంతో గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది. ఇదిలా ఉండగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాదాబైనామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో సాదాబైనామాలు క్లియర్ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే సాదాబైనామాలపై హైకోర్టు స్టే ఉండటంతో ఈ అంశం పరిష్కారానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఉండేది. ఇప్పుడు కోర్టు తీర్పుతో సాదాబైనామాలను క్లియర్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని చెప్పాలి.



## హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

మొదటిపేజీ తరువాయి..

డబ్బును నిజమైన పెట్టుబడులుగా మార్చకుండా, నకిలీ అకౌంట్లలోకి మళ్లించారు. స్టాక్ మార్కెట్‌లో బలమైన కంపెనీల ద్వారా లాభాలు వస్తాయని ప్రచారం చేసినప్పటికీ, వాస్తవానికి మొత్తం మోసపూరిత కార్యకలాపమేనని అధికారులు ధృవీకరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఏవి సొల్యూషన్స్ డైరెక్టర్ గడ్డం వేణుగోపాల్ను పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే ఐఐటి క్యాపిటల్ -టెక్నాలజీస్ ఎం.డి శ్రియస్ పాల్ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఏవి సొల్యూషన్స్‌కి అనుబంధంగా దాదాపు 10 షెల్ కంపెనీలు ఏర్పాటు- చేసినట్లు- దర్యాప్తులో తేలింది. ఈ కంపెనీల ద్వారా దేశంలో సేకరించిన నిధులను విదేశాలకు తరలించినట్లు- అధికారులు గుర్తించారు. ఏవి సొల్యూషన్స్, శ్రీనివాస అనల్టిక్, ట్రేడ్బుల్ -టె-క్నాలజీ, ఐఐటి క్యాపిటల్ -టె-క్నాలజీ పేర్లతో డబ్బులు వసూలు చేసినట్లు- సమాచారం.

## గిరిజన తండాల్లో రోడ్లు, మౌలిక వసతులకు పెద్దపీట

### గిరిజన శాఖ ద్వారా 700 కోట్లకు ప్రతిపాదనలు

### ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి

హైదరాబాద్,ఆగష్టు20(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో అన్ని గిరిజన తాండాలు, గుడాలల్లో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు అభివృద్ధికై- రాష్ట్ర గిరిజన శాఖ ద్వారా 700 కోట్ల రూపాయాలను ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి అందజేయండం జరిగిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ-, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం నాడు సచివాలయంలో విలేఖరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గిరిజన తాండాలను, గుడాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేసెందుకు ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేస్తుందని తెలిపారు. ఈ శాఖల అభివృద్ధికై- కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కూడా ప్రత్యేక దృష్టిసారించి రాబట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే తాను కేంద్ర గిరిజన శాఖ మంత్రి ఢిల్లీలో పలుమార్లు కలసి నిధులను విడుదల చేయాలని కోరడమైనదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అన్ని గురుకుల పాఠశాలలో నాణ్యమైన బోజన సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో హాస్టల్ లలో అల్యూమినియం వంట పాత్రలు వాడకం వలన పలు సమస్యలు వచ్చేవని, వీటి స్థానంలో స్టెయిన్లెస్ స్టీల్ పాత్రలు సరఫరా చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా జిల్లా, మండల స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేసి బోజన నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ః క్ష, ఃఉక్ష, ఉఃఐక్ష ఇతర శాఖల అధికారులతో తప్పనిసరిగా వసతి గృహాలను సందర్శించి ఎక్కడా సమస్య రాకుండా చూసెందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వసతి గృహాలలో కామన్ డైట్ ను అమలు చేస్తున్నట్లు-, అందుకు అవసరమైన కూరగాయలు, గుడ్లు, చికెన్ ఇతర వస్తువుల కోనుగోలు జిల్లా స్థాయిలో టెండర్ల ద్వారా పారదర్శకంగా కోనుగోలు చేసెందుకు ఏర్పాట్లు- చేస్తున్నామని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు అందేచేస్తున్న నెలకు రూ.300 పింఛన్ ను 3000 రూపాయాలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ఈ విలేఖరుల సమావేశంలో సాంఘిక సంక్షేమ, గురుకుల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిని పాల్గొన్నారు.

దేవాదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానము
మార్కెట్ రోడ్, కరీంనగర్ పట్టణము

లేఖ నెం.16/ఎస్‌విఎస్‌టి/2025 సీల్డు టెండర్-కమ్-బహిరంగ వేలము ప్రకటన తేది:20-08-2025

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా దేవాదాయ ధర్మాదాయ శాఖ, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానము, మార్కెట్ రోడ్డు, కరీంనగర్ పట్టణము షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెలసరి క్రింద కిరాయి ఇచ్చుటకు గాను తేది: 26-08-2025 రోజున ఉదయం 11.00 గంటలకు ఈ దిగువ తెలిపిన అంశమునకు సీల్డు టెండరు-కమ్-బహిరంగ వేలము నిర్వహించబడును.

| క్ర. సం. | వివరము | షెడ్యూల్ ఖరీదు | డిపాజిట్ సొమ్ము | కాల పరిమితి |
|---|---|---|---|---|
| 1. | షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెలసరి కిరాయి క్రింద కిరాయికి ఇచ్చుటకు గాను సీల్డు టెండర్ కం బహిరంగ వేలము (పొడవు 60X15 వెడల్పు).(గృహోపకరణ సామాగ్రి మరియు శీతాకాల సామాగ్రి,హ్యాండ్లూమ్స్ సామాగ్రి (బట్టలు) అమ్మకొను షాపు కోసం నెలసరి కిరాయి క్రింద) | 200/- | 3,00,000/- | తేది 1-9-2025 నుండి 31-8-2028 వరకు (3) సంవత్సరాలు |

ప్రకటన వెలువడిన తేదీ నుండి వేలము రోజు ఉదయం 10.00 గంటల వరకు సదరు ఆలయము నందు షెడ్యూల్ ఫారములు విక్రయించబడును. వేలమునకు సంబంధించిన వేలము పాట షరతులు మరియు ఇతర వివరములకు ఆలయ కార్యాలయము నందు సంప్రదించగలరు.

సం/- కార్యనిర్వహణాధికారి, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము, మార్కెట్ రోడ్, కరీంనగర్ పట్టణము
DIPR R.O.No.6774-PP/CL/ADVT/1/2025-26, Date:20.08.2025

## రాజీవ్ గాంధీ దూరదృష్టి వల్లే భారతదేశం ఐటీ విప్లవం దిశగా పయనించింది

– నేటి యువతకు టెక్నాలజీ ఆధారిత భవిష్యత్తు సిద్ధమైంది
– పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ





**మంచిర్యాల, 20, ఆగస్ట్, (ప్రజా జ్యోతి) :** రాజీవ్ గాంధీ దూరదృష్టి వల్లే భారతదేశం ఐటీ విప్లవం దిశగా పయనించిందని, నేటి యువతకు టెక్నాలజీ ఆధారిత భవిష్యత్తు సిద్ధమైందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. బుధవారం న్యూ ఢిల్లీలో భారత మాజీ ప్రధాని, విజనరీ లీడర్, స్వర్గీయ రాజీవ్ గాంధీజయంతి సందర్భంగా నిర్వహించిన మహానివాళి కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎంపీలతో కలిసి పాల్గొన్నారు.ఎంపీ వంశీకృష్ణ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, ఆయన కాలంలో అమలు చేసిన 18 ఏళ్లకు ఓటు హక్కు, పంచాయతీ రాజ్ సంస్కరణలు, ఆధునిక టెలికమ్యూనికేషన్ విస్తరణ భారత ప్రజాస్వామ్యానికి మైలురాళ్లు అయ్యాయని వివరించారు. రాజీవ్ గాంధీ కలలలోని భారతదేశంలో యువత ఆధారంగా, విజ్ఞానం ఆధారంగా ఎదిగే శక్తివంతమైన దేశమని, ఆ కలను నెరవేర్చే దిశగా రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందన్నారు. అంతేకాకుండా, రాజీవ్ గాంధీ వారసత్వాన్ని కొనసాగిస్తూ, తెలంగాణ అభివృద్ధి, ప్రజాస్వామ్యాన్ని బలపర్చడం, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయడం కోసం తాను ఎప్పటికీ కట్టుబడి ఉంటానని ఎంపీ స్పష్టం చేశారు.

## గణేష్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరగాలి

కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 19, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సోదం భావంతో నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాలపై పీస్ కమిటీ సమావేశం లో జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణపై హిందూ, ముస్లిం ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలవాలని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా జరుపుకోవాలని కోరారు. ప్రజల ఆచార సంప్రదాయాలకు భంగం కలగకుండా ఉత్సవాలు జరగాలని సూచించారు. ప్రతిష్ఠాపనలు, నిమజ్జనం సహా అన్ని కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ముగియాలని తెలిపారు. జిల్లా, డివిజన్ స్థాయిలో అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మల్, బైంసా, ఖానాపూర్ పట్టణాల్లో రూట్‌ల వారీగా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ మండపం వద్ద సీసీ కెమెరాలు అమర్చాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. నిమజ్జనం జరిగే రూట్లలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, రహదారులు సక్రమంగా ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల క్రేన్‌లను సిద్ధం చేయాలని సూచించారు. నిర్మల్, బైంసా, ఖానాపూర్ పట్టణాల్లో నిమజ్జన ప్రాంతాలను అధికారులు ముందుగానే పరిశీలించాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీ, వైద్య ఆరోగ్య, విద్యుత్ తదితర విభాగాలు పరస్పర సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల విషయంలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడతారని తెలిపారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక బందోబస్తు ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఉత్సవాలు మరింత సాఫీగా జరిగేలా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ అవినాష్ కుమార్, రాజేష్ మీనా, బైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరావు పటేల్, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా చూడాలి

కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 20, (ప్రజాజ్యోతి) :** జిల్లా రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. బుధవారం సోన్ మండల కేంద్రంలోని డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రం ఎరువులు, విత్తనాల షాపును జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎరువుల కొరత లేదని, యూరియా, డీఏపీ వంటి ఎరువులు సరిపడా స్టాక్‌లో ఉన్నాయని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల ప్రకారం ఎరువులను వినియోగించాలని సూచించారు. ప్రతి షాపులో ఎరువుల రేటు చార్ట్ తప్పనిసరిగా ప్రదర్శించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షణ నిరంతరం కొనసాగించాలని వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు ఎరువుల వినియోగంలో జాగ్రత్తలు పాటించేలా, సరైన విధానంలో వ్యవసాయం సాగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ లు సోన్ గోదావరి పుష్కర ఘాటును పరిశీలించారు. భారీ వర్షాలతో గోదావరి నది వరద ప్రవాహాన్ని అంచనా వేస్తూ గణేష్ నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. వర్షాల కారణంగా పంట నష్టం జరిగితే వెంటనే సర్వే పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో ఏఎస్పీ రాజేష్ మీనా, ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, తహసీల్దార్ మల్లేష్, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టిబిజికేఎస్ గౌరవాధ్యక్షుడుగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

కేంద్ర కార్యవర్గ సమావేశంలో పూర్తి స్థాయిలో ఏక గ్రీవంగా ఎన్నిక





**మంచిర్యాల, 20, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** బిఆర్ఎస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టిబిజికేఎస్ కు గౌరవాధ్యక్షుడుగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను నియమిస్తూ ఇదివరకే కేటీఆర్ నిర్ణయం తీసుకున్న తెలిసిందే. బుధవారం హైదరాబాదులోని తెలంగాణ భవన్‌లో జరిగిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికేఎస్) కేంద్ర కార్యవర్గ సమావేశంలో కొప్పుల ఈశ్వర్‌ను సంఘం గౌరవ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఇతర కోల్‌బెల్ట్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యేలు టీబీజీకేఎస్ సంఘం సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. గౌరవాధ్యక్షుడుగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌ను ఈ సందర్భంగా అందరూ శాలువాలతో సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తనకు ఈ పదవిని ఇచ్చిన పార్టీ అధినేత కేసీఆర్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంకు సింగరేణిలో తిరిగి పూర్వ వైభావాన్ని తీసుకురావడానికి, సింగరేణి కార్మికుల సమస్యలపై కొట్లాడుతానని చెప్పుకొచ్చారు.

**ఊహించినట్టే జరిగింది.. కల్వకుంట్ల కవిత ను తప్పించారు ......** ఇన్నాళ్లు ఈ పదవిలో మాజీ ఎమ్మెల్సీ, మాజీ ఎంపీ, కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవిత మొన్నటిదాకా కొనసాగారు. ఈ మధ్యలో ఆమెకు టిఆర్ఎస్ పార్టీతో, కేటీఆర్ తో, ఇతర సంబంధీకులతో జాగృతి అధ్యక్షురాలిగా మాజీ ఎమ్మెల్సీగా విమర్శలు ఆరోపణ లు చేస్తున్నారు. దాంతో ముందుగా ఈ సంఘం గౌరవ అధ్యక్షురాలుగా ఆమెను కేటీఆర్ తొలగించి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు ఆ పదవిని ఇస్తున్నట్లు కేటిఆర్ నిర్ణయము తీసుకుని ప్రటించారు . నేడు పూర్తి స్థాయిలో అధికారికంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టిబిజికేఎస్ గౌరవాధ్యక్షుడుగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నికయ్యారు .కల్వకుంట్ల కవిత దాదాపు పది ఏళ్ల పాటు యూనియన్ కు గౌరవ అధ్యక్షురాలుగా ఉంటూ ఒక వెలుగు వెలిగారు. పదవి యూనియన్ కు సంబధమే అయినా ఈ బొగ్గు గనుల ప్రాంతంలోని అన్ని ఏరియాల ఎం పి, ఎమ్మెల్యే లకు తానె పెద్ద నాయకురాలు అయ్యారు . కేటీఆర్ కవిత ల మధ్య దూరం పెరిగిన సందర్భంలో సింగరేణిలో ప్రతిష్టాత్మకంగా ఉన్న సంఘాన్ని తిరిగి బలోపేతం చేయ డానికి, సంఘం కార్యకర్తలకు నాయకులకు పూర్తి భరోసా కల్పించడానికి ఈ అంశాన్ని పార్టీ తీసుకువచ్చారు. పదవి నుచి తనను తొలగించడం తో కవిత కూడా సింగరేణి లో తన హవా కొనసాగించడానికి సింగరేణిలో జాగృతి పేరిట ఈ మధ్యలో కమిటీలు వేశారు ఇదే సందర్భంలో సింగరేణిలో హిందూ మజ్దూర్ సంగ్ (హెచ్ఎంఎస్) అన్ని డివిజన్ల ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తాను దసరా తర్వాత సింగరేణి వ్యాప్తంగా యాత్ర చేస్తానని ఆమె ప్రకటించడం జరిగింది. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే అదే సమయంలో ఆ సమావేశంలో టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలుగా తానే కొనసాగుతున్నట్లు ఆమె చెప్పడం. బి ఆర్ ఎస్ పార్టీ బాసులు దాంతో హుటాహుటిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు టీజిబికేఎస్ ఇన్చార్జిగా ప్రకటించి ఆయనను నేడు సంఘం గౌరవ అధ్యక్షునిగా పూర్తిస్థాయిలో ఎన్నుకున్నారు. ఇక గౌరవ అధ్యక్షుడి ఎన్నిక పూర్తి కావడంతో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పూర్తిస్థాయిలో కార్యకలాపాలను చేపట్టినట్లు కార్మిక క్షేత్రంలోకి వెళ్లి సమస్య వల్ల పై పోరాటం చేయడానికి సమాయాతం అవుతున్నట్లు స్పష్టమ వుతుంది.

## మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన రామగుండం పోలీస్ కమిషనర్






**మంచిర్యాల, 20, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు.

ఈ వాహ నాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా భుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోపచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరి జ్ఞానాన్ని వినియోగించుకొని, అత్యాధునిక పరికరాలతో రూపొందిం చబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని రామగుండం కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎదైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వ్రేలిముద్రలతో ఇతర సాక్ష్యాదారా లను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ఏ ఓ శ్రీనివాస్, ఏఆర్ఏసీపీ ప్రతాప్, ఏ. రాము, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.ఎఫ్ఎస్ఎల్ మంచిర్యాల్, ఇన్స్పెక్టర్‌లు రవీందర్, చంద్రశేఖర్ గౌడ్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, ఆర్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిసి హరీష్‌తో ఇతర పోలీస్, క్లూస్ టీమ్, సిబ్బంది పాల్గొన్నారు.

## మహారాష్ట్ర వరదలో చిక్కుకున్న మంచిర్యాల రామ్ నగర్ వాసులు

– ఆదుకోవాలని దీనంగా వేడుకోలు – ఆదుకుంటాము : బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి






**మంచిర్యాల, 20, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** భారీగా కురుస్తున్న మహారాష్ట్ర వరదల్లో వజ్రల్ జిల్లా ప్రాంతం లో మంచిర్యాల పట్టణానికి చెందిన రాంనగర్ వాసులు వరదల్లో చిక్కుకొని నానా కష్టాలు పడుతున్నారు. మహారాష్ట్ర కొల్హాపూర్ జిల్లా గగన్ బాపడా ప్రాంతంలో చిక్కుకున్నారు. మంచిర్యాల పట్టణము రాంనగర్ చెందిన దాదాపు 25 మంది మహిళలు ,పెద్దలు 8 మంది పిల్లలు కలిసి మహారాష్ట్ర కర్ణాటక తీర్థయాత్రలకు బయలుదేరి వెళ్లారు. నిన్న మంగళవారం నుంచి అక్కడే ఉన్నారు. భారీ వర్షాలకు వరదలతో ముందుకు వెళ్ళలేక వెనక్కి రాలేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదనతో అక్కడి నుంచి సమాచారం పంపించారు. వారి వాహనం కూడా పాడవడంతో ఏం చేయాలో దిక్కు చూడదని పరిస్థితిలో ఉన్నామని వారు దుఃఖంతో, ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పోలీసులకు ఫోన్ చేసి సహాయము అడిగిన సరిగా స్పందించడం లేదని, నీళ్లు, తిండి విద్యుత్తు, లేదని పిల్లలకు జ్వరాలు వచ్చాయని ఏం చేయాలో పాలుపోవడం లేదని ఇంక మూడు రోజుల వరకు ఇక్కడే ఉండాలని ఇక్కడి పోలీసులు చెబుతున్నారని తమను ఆదుకోవాలని తెలంగాణను ప్రభుత్వాన్ని దీనంగా ఒక సెల్ఫీ వీడియో ద్వారా కూడా విడుదల చేసి ఆవేదనగా వేడుకున్నారు.

**ఆదుకుంటాము : మంచిర్యాల బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి :** మహారాష్ట్ర వరదల్లో చిక్కుకున్న మంచిర్యాల పట్టణం రాంనగర్ వాసులను ఆదు కుంటామని మంచిర్యాల బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి బుధవారం తెలిపారు . పలు కుటుంబాలు మహారాష్ట్ర లో తీర్థ యాత్రలకు వెళ్లి తిరుగు ప్రయాణంలో కొలా పూర్ లో వరదల్లో చిక్కుకోవడంతో వారు బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి ని సహాయం కొరకు సంప్రదించారు.

రఘునాథ్ మహారాష్ట్ర ఔసా ఎమ్మెల్యే అభిమన్యు పవార్ కి దృష్టికి తీసుకు వెళ్లడంతో వారు వెంటనే స్పందించి మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విషయం తెలుపగా వారు కొలాపూర్ జిల్లా కలెక్టర్ కు విషయం తెలిపి బాధితులకు తక్షణ సహాయక చర్యలు చేపట్టి సురక్షిత ప్రాంతానికి తరలించి స్వస్థలానికి వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించినట్లు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు.

## తల్లిపాలే శిశువునకు అత్యుత్తమమైన ఆహారం



ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 20, (ప్రజాజ్యోతి) :** శిశువులకు తల్లిపాలు అత్యుత్తమ ఆహారం అని ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన బేబీ ఫీడింగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వలన శిశువుల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా సమృద్ధిగా పోషకాహారం అందుతుందని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, రక్తహీనత, రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధుల నుంచి రక్షణ పొందే అవకాశం ఉందని వైద్యులు సూచించారని మంత్రి తెలిపారు. ప్రతి శిశువుకూ తల్లిపాలు అందించాల్సిన అవసరాన్ని వైద్యశాఖ అధికారులు ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆర్డీవో రత్న కళ్యాణి, డీఎమ్అండ్‌హెచ్ఓ డా.రాజేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి



**జన్నారం, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో చేపట్టనున్న బీసీ సత్యాగ్రహ దీక్షకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బీసీ ఉద్యమ కులాల పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా బీసీలను అణగదొక్కేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని, అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఐలవేణి రవి, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంద్ర పురుషోత్తం, మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు కుంట మహేష్, కట్ట వెంకటేశ్వర్లు, శ్రీరాముల ఆంజనేయులు, శ్రీరాముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు





**జన్నారం, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్ మరియు ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర నాయకుడు సోహైల్ షా ల ఆధ్వర్యంలో బుధవారం రోజున భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంస్కరణలను తీసుకువచ్చి దేశాన్ని అగ్ర పథంలో ఉండేలా చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఆయన నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఎన్.ఎస్.యు.ఐ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, ఫసివుల్లా,పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇసాక్,నాయకులు మహమ్మద్ రియాజుద్దీన్, ముత్యం సతీష్,రమేష్,లక్ష్మీ,సుధీర్,నందు నాయక్,ముత్యం రాజన్న, దాసరి గణేష్,అజహర్,తదితరులు పాల్గొన్నారు

## సత్యాగ్రహ దీక్షకు బిజెపి నాయకులు, రఘునాథ్ వెరబెల్లి మద్దత్తు



**మంచిర్యాల, 20, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో జి.ఓ నం 49ని రద్దు చేయాలని, పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిర్పూర్ శాసన సభ్యులు పాల్వాయి హరీశ్ బాబు కాగజ్ నగర్‌లోని అయన నివాసంలో గత మూడు రోజులుగా చేస్తున్న సత్యాగ్రహ దీక్షకు మంచిర్యాల జిల్లా బిజెపి నాయకులు రఘునాథ్ వెరబెల్లి, మంచిర్యాల జిల్లా బీజేపీ నాయకులు బుధవారం కలిసి సంఘీభావం తెలిపారు. జిఓ నం 49ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పూర్తిగా రద్దు చేయాలని అదే పోడు రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా రఘునాథ్ డిమాండ్ చేశారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ఖానాపూర్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండల కేంద్రం లో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చౌరస్తాల గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు.

రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా ఐటి విద్య టెలికం రక్షణవాణిజ్య సంస్కరణలు ప్రవేశ పెట్టారు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మార్కెట్ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్ పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప సత్యనారాయణ రెడ్డె తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్ మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు షావుకత్ పాషా జిల్లా నాయకులు అమానుల్ల ఖాన్ జహీర్ మడిగేలా గంగాధర్ మెదరే సత్యనారాయణ శేషాద్రి తుమ్ చరణ్ నేరల్ల సత్యనారాయణ గుగ్గిళ్ల రాజేందర్ డీలర్ రాజేందర్ ద్యావతి రాజేశ్వర్ మీర్జా శారు ఖాన్ అడ్వాలా శంకర్ లొకిని జూని నయీమ్ బాయ్ జహీరొద్దిన్ కాటేకే రాజేందర్ అయ్యూబ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు పలువురు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివి



**దేవరకద్ర ఆగస్టు 20 ప్రజా జ్యోతి** దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని నాయకులు అన్నారు. బుధవారము దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద ఇందిరా గాంధీ కట్ట దగ్గర నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని నాయకులు అన్నారు. ఐటీ విప్లవానికి బాటలు వేసిన మహానేతగా ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఫారుక్ అలీ, దేవస్థానం చైర్మన్ నర్సింహారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, అంజన్ కుమార్ రెడ్డి, కిరణ్ రెడ్డి, బలుసుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రమౌళి, రామాంజనేయులు, కృష్ణయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 20:** అలంపూర్ నియోజకవర్గం ఐజా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎ.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు.పట్టణ అధ్యక్షుడు మధు కుమార్ మాట్లాడుతూ,రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న సందర్భంలో దేశానికి మరువలేని సేవలు చేసి అనేక ప్రాజెక్టుల నిర్మించారు,ప్రజల సంక్షేమానికి మరువలేని సేవలు అందించారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉత్తనూరు జయన్న,పట్టణ కౌన్సిలర్లు గిత్తల,దేవరాజు,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మద్దిలేటి,అధికార ప్రతినిధి మైనర్ బాబు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవేంద్ర,రవీందర్,మాజీ సర్పంచు లక్ష్మన్న,మాజీ ఎంపీటీసీ సుధాకర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ లాల్ గౌడ్, బసవరాజు,వై వెంకటేష్,రఘు,మహేష్ ముఖ్యరన్న,చంటి,దూద్ భాష,రంగస్వామి,షఫీ, షమీర్,ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద 5 గేట్లు ఓపెన్

– దిగివకు నీటి విడుదల



**దేవరకద్ర ఆగస్టు20 ప్రజా జ్యోతి** ఉమ్మడి జిల్లాలోని భారీ మధ్యతరః ప్రాజెక్ట్ అయిన కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద వరద నీరు ఎక్కువగా రావడంతో అధికారులు బుధవారం ఉదయం ఐదు గేట్లను ఓపెన్ చేసి 7500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.గత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టు దగ్గర 31 అడుగులకు నీరు చేరింది. మొత్తం 33 అడుగులకు గాను 31 ఫీట్ల వద్ద నీరు ఉన్నది. ఇన్ఫ్లో 1500 క్యూసెక్కుల నీరు ఉండగా ఔట్ ఫ్లో 1 500 క్యూసెక్కులు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 2.270 టిఎంసిలు ఉండగా ప్రస్తుతం నీటి నిలవ 2.2 టీఎంసీలు నీరు ఉన్నాయని అధికారులు తెలిపారు. చుట్టుపక్కల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ డ్యాం సందర్శించారు. ఏవైనా అవసరం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు చెప్పారు.

### గణేష్ మండపాలకు పోలీసులు

# అనుమతి తప్పనిసరి: ఎస్సై నాగన్న



**దేవరకద్ర ఆగస్టు 20 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండలంలో గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి అని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాలు ఏర్పాటు కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని స్థానిక ఎస్సై నాగన్న కోరారు. బుధవారం మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో వినాయక ఉత్సాహ కమిటీ సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని, ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి సులభంగా ఉంటుందని ఎస్సై తెలిపారు. పోలీస్ శాఖ అనుమతి ద్వారా మండపాలు మంజూరు చేయడం జరుగుతుందని ఆ తర్వాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా వినాయకుని ఏర్పాటు చేసే మొదటి రోజు నుంచి తీసే వరకు మంటపాల వద్ద కచ్చితంగా దానికి సంబంధించిన ఉత్సాహకమిటీ సభ్యులు ఇద్దరు రాత్రి సమయంలో ఉండాలని ఎస్సై వారికి విజ్ఞప్తి చేశారు. అలాగే వానలు నడిపేవారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈసారి డీజే లకు అనుమతి లేదని ఒకవేళ ఎవరైనా పెడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. ఈ సమావేశంలో గోవర్ధన్ రెడ్డి ఆది హనుమంత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రాంపండు సయ్యద్ ఫారక్ అలీ, జగన్మోహన్ రెడ్డి కిరణ్ రెడ్డి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

### అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిని

# పరిశీలించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

– ఉన్నత అధికారులతో మాట్లాడి బ్రిడ్జి పనులను పునర్ ప్రారంభించి అందుబాటులోకి తీస్తామని హామీ



**పెబ్బేర్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** శ్రీ రంగపురం మండలంలోని జనంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు వివిధ ప్రమాదాలలో గాయపడిన నాయకులను పరామర్శిస్తూ సుడిగాలి పర్యటన చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి గ్రామ రైతుల పిలుపుమేరకు జనంపేట బున్యదిపురం మధ్యలో ఉన్న వాగుపై నిర్మిస్తున్న ఉన్న పనులను పరిశీలించడం జరిగింది. ప్రభుత్వ ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే పనులను పునర్ ప్రారంభిస్తామని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. చాలా గ్రామాల ప్రజలకు నేషనల్ హైవే రోడ్డు ఈ మార్గంలో దగ్గరవుతుందని మరియు పంట పొలాలకు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ఆకాంక్షించడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లో ఈ బ్రిడ్జిని ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇవ్వడం జరిగింది. టిపిసిసి ప్రదాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, ఈశ్వరయ్య నాయుడు,జానంపేట మహేశ్వర్ రెడ్డి,కృపాకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు అక్షయ్ కుమార్, ఇర్ఫాన్,సోషల్ మీడియా పాతపల్లి చంద్రశేఖర్, %అంబఱ% రోహిత్, శ్రీనివాస్ గౌడ్ భీముడు కురుమయ్య ఆనంద్ లోకేష్ వెంకటేష్ ఇమ్రాన్ నరసింహ యాదవ్, గట్టు రాజు, కిరణ్ కుమార్, గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

- రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి
- రేవంత్ రెడ్డికి తిట్లమీద ఉన్న ధ్యాస రైతుల మీద లేదు
- బాసు హనుమంతు నాయుడు








**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 20:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో యూరియా ఇవ్వట్లేదు అంటూ అంబేద్కర్ చౌక్ వద్ద రైతులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు పాల్గొని మాట్లాడుతూ.. రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కెసిఆర్ హాయంలో పదేండ్ల పాలనలో రాని కొరత ఇప్పుడు ఎందుకు వచ్చిందని బాసు హనుమంతు నాయుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేసీఆర్ హమాలీ ఖర్చుతో సహా ఇచ్చి యూరియా పంపించారు అని బాసు హనుమంతు నాయుడు గుర్తు చేశారు.రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తే ఒక్క బస్తా ఇస్తామని చెప్పడం బాధాకరం దేవుడు దర్శనమైన దొరుకుతుందేమో కానీ ఎరువుల బస్తా దొరకడం లేదని,రైతులు చెప్పడం ఈ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదని ఎకరాకు రూ.500 భారం పడుతున్నదని,ఇది రైతు పై అదనపు భారం వేయడమే అన్నారు. ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పించుకోవడానికి కృత్రిమ ఎరువులు సృష్టిస్తున్నద ఆరోపించారు.ఇక్కడ నుంచి పక్కనే ఉన్న కర్ణాటక కు ఎరువులు తరలిస్తున్నారని ఆరోపించారు రాష్ట్రంలో 8 మంది ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు తెలంగాణ నుంచి ఉండి ఎరువుల కొరత తీర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు.51సార్లు ఢిల్లీకి పోయిన రేవంత్‌రెడ్డి రైతుల ఎరువుల కొరత తీర్చలేదన్నారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నట్లు రేవంత్‌రెడ్డికి తిట్లు ఎక్కువ పని తక్కువ అన్నారు. ప్రజలకు కావాల్సింది పని మాత్రమేనని,రేవంత్‌రెడ్డికి తిట్ల మీద ఉన్న ధ్యాస రైతుల మీద లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### రైతు సేవ కేంద్రాలను

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే





**దేవరకద్ర ఆగస్టు 15 ప్రజాజ్యోతి** రైతు సేవ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు. బుధవారము దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో హైదరాబాద్ అగ్రికల్చర్ కోపరేటివ్ అసోసియేషన్ హ కా హెచ్ ఏ సి ఏ రెండు రైతు సేవ కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రైతు సేవ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాలలో రైతు సేవ కేంద్రాలను ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయం అని ఆయన అన్నారు. ఈ రైతు సేవకేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉండే విధంగా యూరియా ఉంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే యూరియా ప్రజలకు అమ్మాలని యజమానులకు ఎమ్మెల్యే సూచించారు. యూరియా కొరత ఉండకూడదనే ఉద్దేశంతోనే ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంజిల్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కథలయ్య, దేవస్థానం చైర్మన్ నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫారుక్ అలీ, కొండ గోవర్ధన్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, అంజన్ కుమార్ రెడ్డి, కొత్త కాపు చంద్రశేఖర్ రెడ్డి, కోన రాజశేఖర్, చంద్రమౌళి, రామాంజనేయులు, వ్యవసాయ అధికారి రాజేంద్ర అగర్వాల్, కన్నయ్య శెట్టి, చంద్రశేఖర్, నరేష్, ఆలంపల్లి లక్ష్మయ్య, జగదీష్, ప్రకాష్, జగన్మోహన్ రెడ్డి, అధికారులు పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన వ్యాపారస్తులు



**దేవరకద్ర ఆగస్టు 20 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో బుధవారము స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో రెండు రైతు సేవ కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేయడానికి రాగా అక్కడ వ్యాపారస్తులు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి, మార్కెట్ చైర్మన్ కథలయ్యకు, టీపీసీసీ ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డికి,శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంజిల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఫారుక్ అలీ, దేవస్థానం చైర్మన్లు నరసింహారెడ్డి గోవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కొండ గోవర్ధన్ రెడ్డి అంజన్ కుమార్ రెడ్డి హనుమంత్ రెడ్డి రాంపండు కోన రాజశేఖర్ జగన్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చంద్రమౌళి రామాంజనేయులు వ్యవసాయ అధికారి రాజేంద్ర అగర్వాల్ దుకాణపు యజమానులు కన్నయ్య చంద్రశేఖర్ జగదీష్ లక్ష్మయ్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు ప్రభుత్వానికి పట్టదా..!

– ఎండ్లబెట్ల గ్రామం వద్ద బ్రిడ్జ్ నిర్మాణం చేస్తామని విస్వరించారు

– బీజేపీ టౌన్ ప్రెసిడెంట్ చెవ్వ ప్రసాద్



**నాగర్ కర్నూల్ ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఎండ బెట్ల గ్రామం వద్ద ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గ్రామంలో కేసరి సముద్రం విపరీతమైన అలుగు నీళ్లు వెళుతు ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని బుధవారం నాగర్ కర్నూల్ టౌన్ బిజెపి అధ్యక్షుడు చెవ్వ ప్రసాద్ ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎండబెట్ల గ్రామం వద్ద బ్రిడ్జి నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చి విస్మరించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గ్రామం మూలమలుపు వద్ద అత్యంత ప్రమాదకరంగా నీరు ప్రవహిస్తూ.. ప్రమాదకరంగా మారడం ద్వారా అనేకమంది గతంలో చెరువులో పడిపోయారని, గత ప్రభుత్వం బి, ఆర్ఎస్ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని తీవ్రంగా ధ్వజమెత్త రు. వర్షాల నేపథ్యంలో కటిగా దరిద్రంలో జీవిస్తున్న బడుగు బలహీన వర్గాల ప్రజలు నీళ్ల ఉధృతతికి ప్రజలు ఇంట్లోనే కాలం వెళ్లదీస్తున్నారని..? ఇంట్లో ఉంటే వాళ్ల కుటుంబాలు పోషణ ఎట్లా గడవాలని..? మరి చిన్న పిల్లల పరిస్థితి దయనీయమైన స్థితిలో ఉన్నదని తీవ్రంగా విమర్శించారు. ఎండబెట్ల గ్రామం వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే భారతీయ జనతా పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని బ్రిడ్జి నిర్మాణం చేపడితే బాగుంటుందని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ శివ ప్రసాద్ సతీష్ కుమార్ నాగమణి అనిల్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 20:** రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఎర్రవల్లి మండలం ఎర్రవల్లి చౌరస్తాలో బుధవారం ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గాయపడిన దేవుని ఆవుకు

# చికిత్స చేసిన వైద్యాధికారులు

ప్రజాజ్యోతి వార్తకు స్పందన..



**దేవరకద్ర ఆగస్టు 20 ప్రజాజ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయం సంబంధించి ఆవు గాయాలు కావడంతో దానికి సంబంధించి దేవుని ఆవుకు చికిత్స చేయాలని అనే వార్త బుధవారము ప్రజా జ్యోతి దినపత్రికలో రావడంతో దీనికి ఈ వార్త కు స్పందించి పశువైద్యాధికారులు దేవాలయం వద్దకు వచ్చి గాయపడిన ఆవుకు చికిత్సలు చేశారు. ఆవుల రక్షణ కోసం దేవాలయ సిబ్బంది వారు పాలకమండలి సభ్యులు చర్యలు తీసుకోవాలని ప్రజలు భక్తులు కోరుతున్నారు.

### సన్నబియ్యాన్ని

# సమర్థవంతంగా డెలివరీ చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల ఆగస్టు 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):** సి.యం.ఆర్.ధాన్యాన్ని వెంటనే డెలివరీ అయ్యేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణమిల్లర్లకు ఆదేశించారు.బుధవారం ఐడిఓసిలోని తమ చాంబర్ లో ఖరీఫ్ 2024-25 ధాన్యం డెలివరీపై పాల్గొన్న 37 రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైస్ మిల్లులో నిలువ ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లింగ్ చేసి సరఫరా చేయాలని మిల్లర్లకు ఆదేశించారు.ఖరీఫ్ 2024-25 ధాన్యం గడువు12-09-2025 వరకు పొడిగించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 37 మిల్లుల్లో నిల్వగా ఉన్న 65,366 టన్నులలో ఇప్పటికే 38,251 టన్నులు బియ్యాన్ని డెలివరీ చేయడం జరిగిందని తెలిపారు.మిగతా సన్న బియ్యాన్ని నిర్దేశిత గడువులోపు డెలివరీ చేయాలని సూచించారు. సిఎంఆర్ రైస్ సమయానికి సరఫరా చేయడం ద్వారా పేదలకు ప్రభుత్వ పథకాల ద్వారా అందించే ఆహార భద్రతలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉంటుందని ఆయన అన్నారు.సన్న బియ్యాన్ని సమర్థవంతంగా డెలివరీ చేయాలని సూచించారు.ప్రతి రైస్ మిల్లులో నిలువ ఉంచిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిఎస్ఓ స్వామి కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి





**పరకాల, ఆగస్టు 20, (ప్రజా జ్యోతి) :** పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీకి చిత్రపటానికి పూలమాల వేసి చెట్లు నాటి నాటారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుడు. యువకుల కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి రాజీవ్ గాంధీ ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవత్మకంగా మార్పులను తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నల గోనాథ్, ఎండి రంజాన్ అలీ, పంచగిరి జయమ్మ, మడికొండ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ ఎస్సై బదిలీ



**భీమదేవరపల్లి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** ముల్కనూర్ ఎస్సై ఎన్.సాయిబాబు సాధారణ బదిలీల్లో భాగంగా వర్ధన్నపేటకు బదిలీ అయ్యారు. భీమదేవరపల్లి మండలంలో గత రెండున్నర సంవత్సరాలుగా శాంతిభద్రతల పరిరక్షణలో నిస్వార్థంగా సేవలు అందించారు. 2023 సాధారణ ఎన్నికలను 2024 లోక్‌సభ ఎన్నికలలో సమర్థవంతంగా ఎన్నికలన బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అత్యంత పకడ్బందీగా తన బలగాలతో ఎన్నికల నిర్వహణ చేయడం జరిగింది.

## కాకతీయ యూనివర్సిటీ స్వర్ణోత్సవాల్లో భరతనాట్యంలో ప్రత్యేక ఆకర్షణగా ధనుశ్రీ




**భీమదేవరపల్లి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** కాకతీయ విశ్వ విద్యాలయం సర్వోత్సవాల్లో భాగంగా తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ కేయూ సంయుక్తంగా మంగళవారం ప్రారంభించిన మూడు రోజుల తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ ఉత్సాహ భరితంగా ప్రారంభమైంది. హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన రామారపు సంధ్యారాణి–రాజు దంపతుల కుమార్తె ధనుశ్రీ, ఈ కార్యక్రమంలో తన భరతనాట్య ప్రదర్శనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ధనుశ్రీ, మయూరి నాట్య కళాక్షేత్రం గురువు కుండే అరుణ రాజ్ కుమార్ శిష్యురాలిగా నిత్యం కృషి చేస్తూ, పలు కార్యక్రమాల్లో తన నృత్యంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటోంది. ఈ కార్యక్రమంలో ఆమె ప్రతిభను గుర్తించిన కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా ధనుశ్రీకి ప్రత్యేక అవార్డు లభించింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఈసం నారాయణ, ఆల్ ఇండియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ ధనుశ్రీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఈ యువనర్తకి మరిన్ని విజయాలు లభించాలని వారు ఆకాంక్షించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల పనిచేసే విజయకేతనం ఎగురవేయాలి

**– మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్**

**రాయపర్తి ఆగస్టు 20 ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుఆదేశాల మేరకు బుధవారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు దిశ గా అందరు కలిసి పనిచేయాలి అని సమావేశం నిర్వహించినరాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్ మండల పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చిలువేరు సాయి గౌడ్, ఎండీ యకూబ్ స్థానిక నాయకులు అయిన తాజా మాజీ సర్పంచ్ అనిరెడ్డి యకూబ్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు చేగురి మల్లేష్,బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఏనుగు కుమార్, మేటుకూరి మల్లేష్, ఓరుగంటి నాగరాజు, ఓరుగంటి వెంకన్న, వెంకట్ సోములు,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుక

**– ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**వెంకటాపురం ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపు రం మండల కేంద్రంలో భారతదేశ మాజీ ప్రధాని,భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను నిర్వహించారు.బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ..రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను ముఖ్యంగా శాస్త్ర సాంకేతిక విప్లవానికి నాంది పలికిన ఆయన దూరదృష్టిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,కిసాన్ సెల్ అధ్యక్షులు కళాధర్ రావు, యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ, శ్రీరాముల రమేష్, ధనపనేని నాగరాజు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీను, మాజీ ఎంపిటిసి కొండపర్తి సీతాదేవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించిన ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్

**– కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు – పాల్గొన్న జాగృతి పోలీస్ కళా బృందం**

**ఎల్కతుర్తి ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలో జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు, ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో స్టూడెంట్స్ ని ఉద్దేశించి ఎల్కతుర్తి ఎస్సై ఏ .ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ,యువత గంజాయి, డ్రగ్స్, గుట్క, ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్స్ కు దూరంగ వుండాలని, సైబర్ మోసాల బారిన పడవద్దని, అలాగే చదువుపై శ్రద్ధ పెట్టాలని రోడ్డు ప్రమాదాలు,డయల్ 100,షీ టీమ్స్,ఈవ్ టీజింగ్,హ్యూమన్ ట్రాఫికింగ్,గురించి వివరిస్తు తల్లితండ్రులు చెప్పిన మాట వినాలని, సైబర్ మోసాలకు గురైతే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి ఫోన్ చేయాలని చెప్పినారు, పలు సామాజిక అంశాలపై పోలీస్ జాగృతి కళా బృందం వారు ఆలపించిన పాటలు ప్రతి ఒక్కరిని ఆలోచింప చేసాయి. అలాగే స్టూడెంట్స్ తొ గంజాయి, మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగ ఉంటామని ప్రతిజ్ఞ చూపించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి, అధ్యాపక బృందం, ఏఎస్ఐ,హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ ఆఫీసర్స్, కళా బృందం ఇంచార్జి ఉమెన్ ఏఎస్ఐ నాగమణి, సభ్యులు, హెడ్ కానిస్టేబుల్స్, విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పిసి పూల్ సింగ్,హోమ్ గార్డ్స్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి, హైస్కూల్ కాలేజ్ స్టూడెంట్స్ ఇతరులు, మొత్తం 300 మంది పాల్గొన్నారు.




# మహిళలు కుట్టు శిక్షణలో మెలకువలను నేర్చుకోవాలి

**– జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ – మహిళా కుట్టు శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్**





**ఆత్మకూరు, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** మహిళలు కుట్టు శిక్షణలో మెలకువలను నేర్చుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఆత్మకూరు మండల కేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు నైపుణ్య శిక్షణ అభివృద్ధి కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, కుట్టుకు సంబంధించిన మెలకువలను శిక్షణ కాలంలో నేర్చుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో మండల మహిళా సమాఖ్య ద్వారా నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ శిక్షణ కేంద్రం ద్వారా ఎంతమంది శిక్షణ పొందుతు న్నారని, కుట్టు శిక్షణలో ఎలాంటి యంత్రాలను వినియోగిస్తున్నారని కలెక్టర్ శిక్షణ పొందుతున్న మహిళలను అడిగారు. దీనిపై మహిళలు స్పందిస్తూ కుట్టు శిక్షణ కేంద్రంలో 45 మంది మహిళలు కుట్టుకు సంబంధించిన మెలకువలను నేర్చుకుంటున్నామని, వివిధ రకాల దుస్తుల కుట్టుకు అధునాతన కుట్టు మిషన్ల ద్వారా శిక్షణ ద్వారా నేర్చుకుంటున్నట్లు బదులిచ్చారు. శిక్షణా కేంద్రంలో మహిళలు కుట్టు మిషన్ల ద్వారా కుడుతున్న విధానాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తరపున కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. టెక్స్టైల్ పార్కులో ఉపాధి అవకాశం వచ్చినా రాకున్నా స్వయం ఉపాధి ద్వారా సొంత కాళ్లపై నిలబడే అవకాశం లభిస్తుందన్నారు. గ్రామాలలో సొంతంగా కుట్టు ను ఏర్పాటు చేసుకుని ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. కుట్టు మిషన్ల కొనుగోలుకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టాలని డిఆర్డిఓ మేన శ్రీనుకు కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్ ఆత్మకూరులో పురోగతిలో ఉన్న పలు ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను అధికారులు, లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఇండ్ల నిర్మాణానికి ఇసుక, కంకర, సిమెంటు, ఇటుకలు, స్టీల్, తదితర సామగ్రి ఎక్కడ నుండి, ఎంతెంత రేట్లకు తెచ్చుకుంటున్నారని లబ్ధిదారును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి గురించి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఏపీఎం సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు శిక్షణ అనంతరం ఉపాధి

**– మహిళా కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**





**దామెర, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** మహి ళలకు శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. బుధవారం హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలోని దామెర కుట్టు శిక్షణ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా కుట్టు శిక్షణ కేంద్రం ట్రైనర్స్, కుట్టు శిక్షణలో మెలకువలు నేర్చుకుం టున్న మహిళలతో కలెక్టర్ మాట్లాడారు. కుట్టు శిక్షణ కేంద్రం గురించిన వివరాలను నిర్వాహకులు, అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కుట్టు శిక్షణ కేంద్రం ద్వారా ఇప్పటివరకు ఎంతమంది మహిళలు శిక్షణ పొందారని, కుట్టు శిక్షణలో నైపుణ్యాభివృద్ధిని ఎలా పెంపొందిస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శిక్షణానంతరం ఉపాధి అవకాశాలను గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కుట్టు శిక్షణలో నైపుణ్య అభివృద్ధిని సాధించాలని మహిళలకు సూచించారు. శిక్షణానంతరం ఉపాధి అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. మహిళా కుట్టు శిక్షణ నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, సెర్ఫ్ అడిషనల్ డిఆర్డివో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కల్పన, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఓరుగంటి రాములు కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 20 ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామంలోనిరుపేద కుటుంబనికి చెందిన ఓరుగంటి రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ ముఖ్య నాయకులు బైరు యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చిలువేరు సాయి గౌడ్, ఎండీ యకూబ్ స్థానిక నాయకులు అయిన తాజా మాజీ సర్పంచ్ అనిరెడ్డి యకూబ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు చేగురి మల్లేష్, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఏనుగు కుమార్, నేనావత్ సోమ్లా, మేటుకూరి మల్లేష్, ఓరుగంటి నాగరాజు, ఓరుగంటి వెంకన్న, వెంకట్ సోములు,తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక వినియోగం అభినందనీయం


**సీసీ కెమెరాలు ప్రారంభించిన ఏసీపీ ప్రశాంత్ రెడ్డి**





**హసన్‌పర్తి, ఆగస్టు–20(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం ముచ్చర్ల గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రసంగిస్తూ మారుతున్న కాలాను గుణంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా గ్రామంలో శాంతి భద్రతలు సక్రమంగా కాపాడవచ్చన్నారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామస్తులు ఐక్యతతో ఉండాలని సూచించారు. గ్రామంలో మద్యపానం నిర్మూలన కోసం బెల్ట్ షాపులను అరికట్టడంలో గ్రామాభివృద్ధి కమిటీ, యువత చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు. మిగతా గ్రామాలు కూడా ముచ్చర్లను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గ్రామంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే, దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం కృషి చేస్తున్న గ్రామ పోలీస్ అధికారి నాగపూరి యాదగిరి గౌడ్‌ను ఈ సందర్భంగా ఏసీపీతో కలిసి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో హసన్‌పర్తి సీఐ చేరలు, ఎస్సై రవికుమార్, సిద్దయ్య, కాంగ్రెస్ నాయకుడు దేవరకొండ అనిల్ కుమార్, మాజీ చైర్మన్ సంఘంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పెద్ది ఇంద్రసేన రెడ్డి, మాదూరి మనోహర్, మండల రవీందర్, చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, సుర ప్రతాప్, దామెర శ్యామ్, సారయ్య, మాట్టడ సాంబయ్య, ప్రతాప్, జితేందర్, సాంబరాజు, పులిగారి రాజేష్, సుర ప్రమోద్, రాము యాదవ్, కంచరకుంట్ల మల్లారెడ్డి, సుధాకర్ రెడ్డి, రావుల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్స్ పంపిణీ



**– చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి**
**– ప్రమాదకరమైన వృత్తి గౌడ వృత్తి**
**– గౌడన్నలకు ప్రమాద భద్రత కల్పించడం ప్రభుత్వ లక్ష్యం**
**– కాటమయ్య రక్షణ కిట్లతో గౌడన్నలకు రక్షణ**
**– గౌడన్న లకు 160 రక్షణ కిట్లు పంపిణి**

**రాయపర్తి ఆగస్టు 20 ప్రజాజ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కల్లుగీత కార్మికులకు బుధవారం 160 కాటామయ్యా రక్షణ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి స్వయంగా కిట్స్‌నుఅందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు అనేక ప్రమాదాలకు గురయ్యే వృత్తిలో పనిచేస్తారని, వారి కి ప్రాణ భద్రత కోసం రక్షణ కిట్స్ ఎంతో అవసరమని తెలిపారు. కార్మికులు తమ భద్రతను విస్మరించకుండా తప్పనిసరిగా ఈ కిట్స్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం వెనకబడిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, ముఖ్యంగా కల్లుగీత కార్మికుల ఆరోగ్యం, భద్రత, ఉపాధి అవకాశాల పెంపు కోసం పలు పథకాలను ప్రవేశపెట్టిందని వివరించారు. అలాగే, ఈ వృత్తిలో ఉన్న కార్మికులకు సామాజిక గౌరవం పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేవలం ఉపాధి కల్పించడం మాత్రమే కాకుండా, భద్రతా ప్రమాణాలు, శిక్షణ, సంక్షేమ చర్యలు ద్వారా వారిని సురక్షితంగా ఉంచడం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారులు, రవీందర్రెడ్డి,శంకరయ్య, కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కోఆర్డినేటర్ బాల్నే వెంకట మల్లు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గ వీరస్వామి, రాయపర్తి మండల అధ్యక్షులు పులి సోమయ్య, గౌరవ అధ్యక్షులు తేరాల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి పెద్దగోని సంపత్, జిల్లా సోషల్ మీడియా బాలగోని రాంబాబు 15 గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు ఎక్సైజ్ శాఖ అధికారు, స్థానిక ప్రజాప్రతినిధులు, బ్లాక్ అధ్యక్షులు హామ్యా నాయక్ , మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ సరికొండ కృష్ణారెడ్డి, చెవ్వ కాశీనాదం కల్లుగీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మారమ్మ తల్లి బోనాల వేడుకలో పాల్గొనున్న ఎస్ ఆర్ ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి ఆగస్టు 20 ప్రజాజ్యోతి :** 21వ తేదీ గురువారం రాయపర్తి మండల కేంద్రంలో నీ అంబేద్కర్ కాలనీలో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించేందుకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి ఉదయం ఏడు గంటలకు హాజరుకానున్నారనీ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు, పాల్గొని విజయవంతం చేయగలరు.

## కుంట ప్రభాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 20 ప్రజాజ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలోని కుంట ప్రభాకర్ తల్లి కుంట బుచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం ఆమె కుటుంబ సభ్యులను పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించినారు.

ఈ పరామర్శలో బాధిత కుటుంబ సభ్యులు, రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు కామ్యా నాయక్, మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, ముద్దరబోయిన వెంకన్న, చెవ్వ కాశీనాథ్, ఎండిన యామ్ నయీమ్ నాయకులు సురేందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నూతన బిల్డింగ్ మంజూరు చేయాలి

**బహుజన్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా**

**వెంకటాపురం ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని భోదాపురం గ్రామంలో ప్రభుత్వ గిరిజన ప్రాథమిక ఆదర్శ పాఠశాలను బహుజన్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బిఎస్ఎఫ్ఐ) నాయకులు బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షులు ఎస్.సాయికుమార్ మాట్లాడుతూ.. బోధపురంలో పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, వర్షం వస్తే విపరీతంగా కురుస్తూపై పెచ్చులు విద్యార్థుల మీద రాలి పడుతున్నాయని తెలిపారు. ఏదో ఒక రోజు పాఠశాల భవనం కులే ప్రమాదం ఉందని,విద్యార్థుల ప్రాణాలకు హాని పొంచి ఉందని అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను స్కూలుకు పంపించాలంటే భయపడుతున్నారని అన్నారు. ఈ పాఠశాలను ప్రభుత్వ ఉన్నతాధికారులు పరిశీలించి తక్షణమే శిథిలావస్థకు చేరిన ఈ బిల్డింగ్‌ని తొలగించి నూతన బిల్డింగ్‌ని మంజూరు చేసి త్వరితగతిన పాఠశాల భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు.తద్వారా విద్యార్థుల ఉపాధ్యాయుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు.ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, సమస్య పరిష్కారం కానీ యెడల భారత రాజ్యాంగ పరిధిలో ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ఐ నాయకులు ఎక్కల వెంకటేష్,దెబ్బకట్ల నాగరాజు,సుంకరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ నాయక్ జన్మదిన వేడుకలు

మల్లేపల్లి,ఆగస్టు 20,(ప్రజాజ్యోతి):





మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొర్ర నాగరాజు నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవరెడ్డి, మల్లేపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, మల్లేపల్లి మాజీ జెడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి, మల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, కోల్ ముంతల్ పాడ్ మాజీ సర్పంచ్ రవి నాయక్, కోల్ ముంతల్ పహాడ్ మాజీ ఎంపీటీసీ యాదగిరి, మల్లెపల్లి మండల మైనారిటీ అధ్యక్షులు మౌలానా, మల్లేపల్లి మున్నూరు కాపు అధ్యక్షులు కోట్ల జగదీష్, చెన్ననేంపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మల్లేపల్లి మండల బంజారా సేవా సంఘం ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్,మల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మల్లేపల్లి మాజీ వార్డ్ సభ్యులు బొడిగ శంకర్, మల్లెపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామి, బక్కులు, రవి,సురేష్, శంకర్, జెమ్లా, వస్త్రం, నరేష్, శంకర్, విటల్, పరమేష్,గద్ద,అభిషేక్, బద్దు, బోయ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ సభ్యులు,యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు అమోఘం

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)

దేశానికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అందించిన సేవలు అమోఘమని



కాంగ్రెస్ జిల్లా నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలలో భాగంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగూరి పాండు ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కార్యదర్శి కుక్క కుమార్, సంజూ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గ్యార సందీప్ ప్రధాన కార్యదర్శి జయసూర్య, మహేష్,ఎం.నవీన్, చేరాల మహేష్, వంశీ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి 1 రోజు జైలు శిక్ష

సూర్యాపేట టౌన్,ఆగస్టు 20(ప్రజాజ్యోతి)

:మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని పలు ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు.ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ ఆరుగురికి (06) పట్టుబడినట్లు ఎస్సై సాయిరాం తెలిపారు.పట్టుబడిన వారిని ఈరోజు 20-08-2025 నాడు కోర్టులో హాజరు పరచగా సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బి.వి.రమణ ఒక్కరికి ఒక్క రోజు జైలు శిక్ష మరియు రూ.2,000/- జరిమానా,అదే విధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన మిగతా ఐదు మందికి (05) కలిపి రూ.7,500/- జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.




# పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం

### తూర్పు గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గుపోసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

### మా సొంత ఇంటి కలలు నిజం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సామెల్ కు రుణపడి ఉంటాం

తుంగతుర్తి, ఆగస్టు 20,(ప్రజా జ్యోతి):

నిరుపేదలకు సంతెంటికలను నెరవేరుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో పలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులందరికి నిలువ నీడను కల్పించాలనే గొప్ప ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు.పేదల సొంత ఇంటి కలను ప్రభుత్వం దశలవారీగా నెరవేరుస్తుందని ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయన్నారు.నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా బలోపేత మైనప్పుడే కుటుంబాలు బాగుంటాయని అన్నారు.రేకులు, పైకప్పులు లేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటూ బేస్మెంట్ కట్టుకున్న వారికి లక్ష రూపాయలు,లెంటల్ లెవెల్ వరకు నిర్మించుకున్న వారికి మరో లక్ష రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఈ విధంగా మొత్తంగా ప్రతి ఇంటికి ఐదు లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఇల్లు కట్టుకునేందుకు ఇసుక, ఎలాంటి కొరత లేకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ పడుతుందన్నారు. ప్రతి పేద ప్రజలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని తెలియజేస్తూ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. నిలువ నీడ లేని మాకు..ఇందిరమ్మ ఇళ్లు ద్వారా మాకు మా సొంత ఇంటి కలలు నిజం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు మందుల సామెల్ కు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ కు రుణపడి ఉంటామని.. బ్రతికినంత కాలం మీ నీతోనే నడుస్తామని పలువురు లబ్ధిదారులు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పూజ శ్రీ, కార్యదర్శి నవీన్ కుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను, పోలేపాక రామచంద్రు, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండగాని సుధాకర్, మాజీ సర్పంచ్ తొట్ల శ్రీను, మాజీ ఉపసర్పంచ్ మహేందర్ గౌడ్, లింగంపల్లి హనుమంతు, లింగంపల్లి శ్రీను, గుండగాని రమేష్, దాసరి మధు, గోపీచంద్,లక్ష్మీ నర్సు, అవిలయ్య, కొమిరెల్లి, వెంకన్న లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరతా లేదు...!

**గత రాత్రి జిల్లాకు 510 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది**

**జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కేటాయింపు జరిగింది**

**యూరియా సక్రమ పంపిణీకి వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



మిర్యాలగూడ, ఆగస్టు 20,( ప్రజాజ్యోతి ):

జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, గతరాత్రి జిల్లాకు వచ్చిన 510 మెట్రిక్ టన్నులయూరియా ను అవసరం ఉన్న రైతులకు పంపిణీ చేయాలని, యూరియా పంపిణీలో ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వ్యవసాయ అధికారులను ఆదేశించారు.బుధవారం ఆమె మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో యూరియా పై మిర్యాలగూడ శాసన సభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ), ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ లతో కలిసి మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాకు వచ్చిన 510 మెట్రిక్ టన్నుల యూరియాను ఆయా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అవసరం ఉన్నంత మేర కేటాయించడం జరిగిందన్నారు. యూరియా సక్రమ పంపిణీకి రెవెన్యూ, పోలీస్, వ్యవసాయశాఖల అధికారులుసమన్వయంతో పంపిణీ చేయాలని, యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకూడదని హెచ్చరించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని, ముఖ్యంగా వ్యవసాయ అధికారులపై ఎక్కువగా ఉందన్నారు. ఉన్న యూరియా నిల్వలను నిజాయితీగా అవసరమున్న రైతులకే పంపిణీ చేయాలని ఆమె ఆదేశించారు.పెద్ద రైతులు అనవసరంగా యూరియా ను నిలువ ఉంచుకోవద్దని, అవసరం ఉంటేనే యూరియాను తీసుకోవాలన్నారు.మిర్యాలగూడ డివిజన్ పరిధిలో మొత్తం 19,500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు సుమారు 14,000 మెట్రిక్ టన్నులు యూరియాను సరఫరా చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ జిల్లా కలెక్టర్ కు వివరించారు.యూరియా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు వచ్చిన తర్వాత సంబంధిత వ్యవసాయ సహాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు అవసరం ఉన్న మేరకు రైతులకు ఇవ్వాలని కలెక్టర్ అన్నారు.యూరియాసక్రమ సరఫరా లో భాగంగా ఆకస్మిక తనిఖీలునిర్వహిం చాలని,ముఖ్యంగా వాడపల్లి చెక్ పోస్ట్ వద్ద యూరియా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ను ఆదేశించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఎరువుల గోదాములను తనిఖీ చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ను కలెక్టర్ ఆదేశించారు.తహసిల్దారులు సైతం ఎప్పటికప్పుడు ఎరువుల దుకాణాలు, గోదాములను తనిఖీచేయాలని ఆదేశించారు.

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ఎరువులు ఉండేలా చూడాలని,ఎరువులు రిటైల్ షాపులకు వచ్చిన తర్వాత సక్రమ పంపిణీకి వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాకు వచ్చిన యూరియా, అవసరమున్న యూరియా,తదితర వివరాలను తెలియజేశారు.

## దేశానికి ఐటీ రంగం తీసుకొచ్చి విప్లవాత్మక మార్పులు తెచ్చిన రాజీవ్ గాంధీ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 20(ప్రజాజ్యోతి):



అతి చిన్న వయసులోనే తల్లి ఇందిరాగాంధీ మరణాంతరం దేశ ప్రధాని గా బాధ్యతలు స్వీకరించి దేశానికి ఐటీ రంగాన్ని తీసుకువచ్చి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ది అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ సమీపంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ 79 వ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. కంప్యూటర్లు,సెల్ ఫోన్లు, టెలికాం,ఐటీ రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహా నేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు.ఆయన ఆశయా ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. గ్రామ సీమలే దేశానికి పట్టుకొమ్మలన్న మహాత్మా గాంధీ మాటలను రాజీవ్ నిజం చేశారన్నారు. దేశంలో మహిళలకు స్థానిక సంస్థల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. దేశంలో యువకులకు రాజీవ్ గాంధీ స్ఫూర్తి అని,యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించడమే కాకుండా ఉపాధి అవకాశాలు కల్పించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రగడ అనురాధ కిషన్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, దండు మైసమ్మ ఆలయం చైర్మన్ కరుణాకర్ రెడ్డి బైరు శైలేందర్, వెన్న మధుకర్ రెడ్డి,నాగుల వాసు, అన్నమయ్య రాము,రుద్రంగి రవి,పంతంగి దశరథ, మద్దెబోయిన శ్రీనివాస్,పొలగాని బాలు, కోడి శివ,కోల నాగరాజు, పిడమర్తి నాగరాజు,కస్పరాజు రమేష్,దివ్య,గుణగంటి వంశీ, అనంతుల యాదగిరి,మాధవి, నవీన్, గండూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీని ప్రోత్సహించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ

మిర్యాలగూడ, ఆగస్టు 20,(ప్రజాజ్యోతి):

భారతవనిలో శాస్త్ర,సాంకేతిక విజ్ఞానాన్ని ప్రోత్సహించి దేశాన్ని ముందుకు తీసుకు పోయిన గొప్ప నాయకుడు స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని అన్నారు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా పార్టీ కార్యాలయంలో రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజీవ్ చౌక్ వద్దనున్న రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ 1986లో జాతీయ విద్యా విధానాన్ని దేశమంతా విస్తరించే ప్రయత్నం చేస్తూ జవహర్ నవోదయ విద్యాలయాలను స్థాపించిన ఘనత రాజీవ్ గాంధీది అన్నారు. సాంకేతిక విద్యను ఎంతగానో ప్రోత్సహించి సూపర్ కంప్యూటర్స్ రూపకల్పనకు ప్రోత్సాహం అందించిన గొప్పతనం ఆయనది అన్నారు. ప్రపంచంలో సాంకేతికపరంగా భారత్ ను నిలపాలన్న దృఢ సంకల్పంతో కృషిచేసిన ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.




## బుద్ధ వనాన్ని కొనియాడిన హ్యూస్టన్ బౌద్ధాచార్యులు

### -కృష్ణాతీర బౌద్ధ వారసత్వాన్ని వివరించిన శివనాగిరెడ్డి

నాగార్జునసాగర్,ఆగస్టు,20:ప్రజా జ్యోతి

నాగార్జునసాగర్ లోని బుద్ధవనం ప్రాజెక్టు ఒక అద్భుత బౌద్ధ వారసత్వ పర్యాటక స్థావరం అని,అక్కడి కట్టడాలు,శిల్పాలు ఆచార్య నాగార్జున స్ఫూర్తిని ఈ తరానికి తెలియజేస్తున్నయని బుద్ధవనం అందాలను టెక్సాస్ రాష్ట్రం హ్యూస్టన్ నగరంలోని వియత్నాం బౌద్ధ విహార ప్రధానాచార్యులు థామ్ అన్నారు.బౌద్ధ పరిశోధకుడు,ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి బుధవారం హ్యూస్టన్ లోని బుద్ధ విహారాన్ని,మూడంతస్తుల పగోడాను, 72 అడుగుల ఖ్యాన్ ఆమ్ బోధిసత్వ విగ్రహాన్ని సందర్శించి,ప్రధాన బౌద్ధ ఆచార్యులును కలిసి కృష్ణా తీర బౌద్ధ వారసత్వ స్థలాలు,బౌద్ధాచార్యులు, అమరావతి- నాగార్జున కొండ,ఇంకా నాగార్జునసాగర్ లో నిర్మించిన బుద్ధవనం గురించి వివరించి,బుద్ధ వనం కు సంబంధించిన వీడియోను ప్రదర్శించగా థామ్ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారని తెలిపారు.తాను నాగార్జున కొండను సందర్శించాలని అనుకుంటున్నానని తెలిపారని శివనాగిరెడ్డి పేర్కొన్నారు,





ఆచార్య నాగార్జునుడి రచనలను బుద్ధవనం ద్వారా ఈ తరానికి తెలియచెప్పే కార్యక్రమాలను రూపొందించాలని బౌద్ధాచార్యులుసూచించారని,ఈ విషయాన్ని తాను బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్యకు తెలియ చెయ్యనున్నట్లుగా తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ బౌద్ధ క్షేత్రాలను గురించి,అమరావతి శిల్పకళ ప్రత్యేకత,కృష్ణా తీరం నుంచి శ్రీలంక ద్వారా బౌద్ధం దక్షిణాసియాదేశాలకు చేరిందని వియత్నాం బౌద్ధ ఆచార్యులు వివరించానని శివనాగిరెడ్డి తెలిపారు.

# కమ్మర్‌పల్లి కస్తూర్బా గాంధీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ





**కమ్మర్‌పల్లి ఆగస్ట్ 20( ప్రజాజ్యోతి).** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్‌ను స్పెషల్ ఆఫీసర్, తిరుమల ప్రసాద, ఎంపీడీవో రాజు శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ పరిసరాలు, విద్యార్థుల వసతి గదులు, వంటగది, ఆహార పదార్థాల నాణ్యతను ఆయన పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి స్వయంగా సేవించారు.విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్న ఆయన, అందిస్తున్న వసతి, భోజనంపై సూచనలు తీసుకున్నారు. హాస్టల్‌లో శుభ్రత, వంటా వసతులు సక్రమంగా ఉ న్నాయన్నారు. విద్యార్థులు, కస్తూర్బా గాంధీ హాస్టల్ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ కౌసల్య లు ఉన్నారు.

# కమ్మర్పల్లి మండలంలో రాజీవ్ గాంధీ జయంతి



**కమ్మర్‌పల్లి ఆగస్టు20, (ప్రజా జ్యోతి)** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను, ఆయన ఆధునిక భారత నిర్మాణంలో చూపిన దూరదృష్టిని గుర్తుచేసుకున్నారు. ముఖ్యంగా యువతకు ఓటు హక్కు 18 ఏళ్లకు తగ్గించడం, సమాచార సాంకేతిక రంగానికి బాటలు వేసిన దూరదృష్టి, పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామీణ అభివృద్ధికి మార్గం సుగమం చేసిన అంశాలను వివరించారు.అలాగే రాజీవ్ గాంధీ దేశం కోసం త్యాగం చేసిన వీరుడని, ఆయన ఆలోచనలు దేశ అభివృద్ధి దిశగా స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవనానికి ఆయన స్ఫూర్తి ఆధారమని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,సుంకట్ రవి, నూకల బుచ్చి మలయ్య, గణేష్ గౌడ్, ప్రదీప్, సింగిరెడ్డి శేఖర్, మాజీ ఉప సర్పంచ్ గంగారాం, పూజారి శేఖర్, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరవేరుతున్న పేదోడి స్వంత ఇంటి కల

– ఫర్శి లించిన మండల అధికారి





**కమ్మర్‌పల్లి ఆగస్టు 20,,ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పేదోడి స్వంత ఇంటి కళ నెరవేచడం లో భాగంగా కమ్మర్ పల్లి మండలం నాగపూర్ గ్రామము నిర్మాణం లో వున్న ఇళ్ళ ను బుధవారం రోజున మండల ప్రత్యేక అధికారి తీర్మాల్ ప్రసాద్, ఎంపీడీఓ రాజా శ్రీనివాస్ లు పర్శిలించి వివరాలను గ్రామ కార్యదర్శి సంధ్య ను అడిగి తెలుసు కున్నారు మొదటి విడత లో 81మంది లబ్ది దార్లను ఏంపిక చేశారు. లబ్దిదార్లకుమంజూరు పత్రాలను అందజేసి ఇళ్ళ నిర్మాణం పనులు ప్రారంభం చేశారు. అందులో మొదట 39 ఇళ్ళ నిర్మాణం కోసం కోలుతాలు చేశామని . కాగా బెసుమేట్ వరకు 19 పూర్తి చేశామని రుపు లెవల్ వరకు07,స్లాబ్ 02 పూర్తి చేశామని గ్రామ కార్యదర్శి సంధ్య అధికార్లకు వివరించారు.కాగా దశల వారీగా చేస్తున్నా పనులను ఎపటికప్పుడు పర్యవేక్షతు నట్లు తెలిపారు.

# పదవి విరమణ మహోత్సవము





**ఇందల్వాయి: మండల ప్రజా జ్యోతి న్యూస్,ఆగస్టు 20** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించిన ప్రధాన ఉ పాధ్యాయురాలు హేమలత బుధవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ముందుగా చదువుల తల్లి సరస్వతి ఫోటోకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి పదవి విరమణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో గత 36 సంవత్సరాలుగా విధి నిర్వహణలో చేసినటువంటి సేవలను మర్చిపోలేమని కొనియాడారు. ఉద్యోగం పొందిన ప్రతి ఉద్యోగి పదవి విరమణ అనేది తప్పనిసరి అన్నారు. అనంతరం చిన్నారులు ఆటపాటలతో అందరినీ ఆకట్టుకునే విధంగా నృత్యాలు చేస్తూ పదవి విరమణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలు హేమలత ని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గన్నారం ప్రాథమిక పదోనోపాధ్యాయురాలు గాయత్రి, చంద్ర యన్ పల్లి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, తపస్ అధ్యక్షులు గంగా ప్రసాద్, బి సి టియు జిల్లా అధ్యక్షులు వినోద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పి ఆర్ టి యు అధ్యక్షులు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 20.(ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించడం జరిగినది అనంతరం నిజాంసాగర్ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల లేసి నివాళులు అర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడినారు ఈ సందర్భంగా 18 సంవత్సరాలకు ఓటు హక్కు అని కంప్యూటర్ రంగంలో కూడా యువతను ముందుకు తీసుకురావాలని ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రమాలు చేపట్టిన మహా నాయకుడు అదే విధంగా ఆయన చేసిన సేవలను కొనియాడడం జరిగింది కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్లరాజు, కామారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు చాట్ల రాజేశ్వర్, బట్టు మోహన్, జమీల్, చింతల రవీందర్ గౌడ్, పాత శివ కృష్ణమూర్తి, తేజపు ప్రసాద్, జొన్నల నర్సింలు, లడ్డు, అన్వర్ హైమద్, షేరు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, గోసంగి సత్యం, పున్న రాజేశ్వర్ మాజీ గ్రంథాలయం చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ.. ప్రగతిలో మేటి..

– ఉత్తమ సొసైటీగా.. ఉమ్మడి జిల్లాలో ఐదవ స్థానం – కమిటీ సభ్యుల సహకారంతో రైతుల అభ్యున్నతికి కృషి

– రైతుల అభివృద్దే నా లక్ష్యం – 'ప్రజాజ్యోతి"తో పిఎసిఎస్ చైర్మన్ కాత్మండి ప్రభాకర్ రావు





**సదాశివనగర్ ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రగతి పథంలో కొనసాగుతుంది. దేశానికి వెన్నెముకైనా రైతుకు నిరంతరం అందుబాటులో ఉంటూ నిస్వార్థ సేవలు అందిస్తు వారి అభ్యున్నతికి చేస్తున్నానని చైర్మన్ కాత్మండి ప్రభాకర్ రావు అన్నారు. ఆయన ప్రజాజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు. తనపై ఉన్న నమ్మకాన్ని మమ్ము చేయకుండా కమిటీ సభ్యుల సహకారంతో రైతుల అభ్యున్నతికి కృషి చేస్తూ వారికి అవసరమైన రుణాలు అందజేసి, సకాలంలో వసూలు చేసి అభివృద్ధి బాటలో నడిపిస్తున్నన్నారు. అభివృద్ధిలో మేటి తనకు తానే సాటి అని నిరూపించుకున్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నానని, రైతుల అభివృద్ధి నా లక్ష్యమని అన్నారు. చైర్మన్ గా వ్యవహరించడమంటే కత్తి మీద సాములాంటినని అన్నారు. ఐదు సంవత్సరాలలో చేసిన అభివృద్ధి ఉత్తమ సోసైటీ గా నిలిచిందని మాడిగేజ్, ఎల్టీలోన్ ల రికవరీ వసూళ్లలో ఉ మ్మడి జిల్లాలో ఐదవ స్థానంలో నిలిచింది. రైతులకు అవసరమైన రుణాలను అందిస్తూ వాటిని సరైన సమయంలో వసూలు చేస్తుండమన్నారు. నాలుగు కోట్ల నుండి 11 కోట్లకు, ఎల్టి లోన్లు పది కోట్లు చేసినామన్నారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా ఈ సంవత్సరం 1800 మెట్రిక్ టన్నులు ఎరువులు రైతులకు అందించమన్నారు. దీర్ఘకాలిక రుణాలు వసూళ్లకు స్పెషల్ గా కేర్ తీసుకొని వసూలు చేశామన్నారు. రైతులకు అందుబాటులో ఎరువులు అందే విధంగా దుర్గం లో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేశామన్నరు. రైతులకు డ్రోన్ ను అందుబాటులో నుంచి రైతులకు పిచికారిపై అవగాహన కల్పించారు. నాకు సహకరించిన సభ్యులకు రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కుటుంబం నేపథ్యం సాధారణ వ్యవసాయ కుటుంబం ఇద్దరు కుమారులు, ఖాట్మాండి సంతోష్ కుమార్, రమ్యరావుకు ఇద్దరు పిల్లలు కామారెడ్డిలో ఎర్త్ మూవీస్ బిజినెస్ లో స్థిరపడ్డారు. నరేష్ కుమార్, సౌమ్య అమెరికాలోని డల్లాస్ లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తున్నారు. అదేవిధంగా ప్రస్తుత పాలకవర్గ సభ్యులందరం ఇలాంటి ఆర్బాటాలకు ప్రచారాలకు తావు ఇవ్వకుండా సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించడం జరిగిందని తెలిపారు. నాకు సహకరించిన సొసైటీ సిబ్బందికి, పాలకవర్గ సభ్యులు, రైతులకు ధన్యవాదాలు తెలిపారు

## వరద కాలువను సందర్శించిన అధికారులు





**కమ్మర్ పల్లి ఆగస్టు 20,ప్రజా జ్యోతి.**కమ్మర్ పల్లి మండలం నాగపూర్ లో గల వరద కాలువ ను బుధవారం రోజున మండల ప్రత్యేక అధికారి తీర్మాల్ ప్రసాద్, ఎంపీడీఓ రాజా శ్రీనివాస్, కార్యదర్శి సంధ్య లు సందర్శించ్చారు. అక్కడే వున్న కార్యదర్శి సంధ్య ను వివరాలు అడిగి తెలుసు కున్నారు. కాగా వన,మాహోత్సవము లో భాగంగా మొక్కల ప్లాంటేషన్ ను చుసి వివరాలు అడిగారు. వివిధ రకాలకు చెందిన 1500 మొక్కలు పెట్టినట్లు ఆమె తెలిపారు.

# కమ్మర్‌పల్లిలో మండల సమీక్ష




**కమ్మర్‌పల్లి ఆగస్టు 20,ప్రజాజ్యోతి.** కమ్మర్‌పల్లి మండల కార్యాలయంలో బుధవారం రోజున ఉపాధి హామీ పనుల జాతర పై , ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి గురించి , గ్రామపంచాయతీ ఓటర్ లిస్ట్ ల గురించి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించిన్నట్లు మండల ప్రత్యేక అధికారి తీర్మాల్ ప్రసాద్, తెలిపారు. ఆయన అందరికీ తగు సూచనలు జారీ చేసినారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించే పథకాలన్నీ కూడా విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశం లో ఎంపీడీఓ రాజా శ్రీనివాస్,, ఎంపీవో సదా శివ్, టెక్నికల్ అసిస్టెంట్ అరవింద్, కార్యదర్శి లు పాల్గొన్నారు.

# మహిళలకు శిక్షణ



**కమ్మర్‌పల్లి ఆగస్టు 20,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలంలో నాబార్డ్ వారి సహకారంతో స్కూల్ పిల్లల యూనిఫామ్ కుట్టే మహిళలకు 15 రోజుల శిక్షణ కార్య కార్యక్రమము మండల ప్రత్యేక అధికారి తీర్మాల్ ప్రసాద్, ఎంపిడిఓ రాజా శ్రీనివాస్ డీపీఎం మోహన్‌ల చేత ప్రారంబించారు. ఇట్టి కార్యక్రమం లో ఏపీఎం కిరణ్ కుమార్ సీసీ లు రవి, శ్రీనివాస్ నవీన్ భాగ్య పీర్యా అలేఖ్య అలాగే వివిధ గ్రామాల నుండి శిక్షణా పొందే మహిళలు అభ్యర్థులు పాల్గొన్నారు.



## జాతీయ రక్తవీర్ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ బాలు

– అవార్డును అందజేసిన లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్త



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 20.(ప్రజాజ్యోతి)** అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని అశోక హెూటల్ లో నిర్వహించిన జాతీయ రక్తవీర్ పురస్కారాల కార్యక్రమంలో భాగంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు వ్యక్తిగతంగా 77 సార్లు,తలసేమియా చిన్నారుల కోసం నాలుగు వేలకు పైగా రక్తాన్ని సేకరించి అందజేసినందుకు గాను జాతీయ రక్తవీర్ పురస్కారాన్ని లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్త, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని ఇప్పటివరకు 25 వేల యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి అందజేయడం జరిగిందని,రానున్న రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను తలసేమియా చిన్నారుల కోసం నిర్వహిస్తామని,ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం మరింతగా కృషి చేస్తానని అన్నారు.ఈ అవార్డు రావడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ లబ్ధిదారులకు సూచించారు





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 20.(ప్రజాజ్యోతి)** బుధవారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలోని ఇందిరమ్మ లబ్ధిదారు మమత నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసుకోవాలని లబ్ధిదారుకు సూచించారు. అదేవిధంగా ఈ గ్రామంలో 32 ఇండ్లు మంజూరు కాగా 12 ఇండ్లకు మార్కౌట్ ఇవ్వడం జరిగిందని వాటిలో మూడు ఇండ్లు బేస్మెంట్ లెవెల్, ఒక ఇల్లు రూఫ్ లెవెల్ వరకు నిర్మాణం జరిగాయని ఇప్పుడు ముహూర్తాలు బాగున్నందున మిగతా లబ్ద దారులు ఇంటి నిర్మాణం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎలాంటి కొరత రాకుండా స్థానికంగా ఇసుక అందించేలా చర్యలు తీసుకోవాలని, మండల స్థాయి అధికారుల కమిటీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వాడే వస్తువుల ధరలను కంట్రోల్లో ఉంచి అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దఅనంతరం సంతాయిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను పరిశీలించి ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి సమస్య రాకుండా అధికారులు దగ్గరుండి పరివేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి విజయపాల్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్, ఎంపీడీవో సాజిద్ అలీ, మండల ప్రత్యేక అధికారి తాసిల్దార్, ఎంపీవో తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ఓవర్ ఫ్లో తగ్గేవరకు చెక్ డాం పై నుండి రైతులు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 20.(ప్రజాజ్యోతి)** బుధవారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి మండలం సంతాయిపేట గ్రామంలోని భీమేశ్వర వాగు పైన ఉన్న భీమేశ్వర చెక్ డ్యామ్ ను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ మధ్య కురిసిన అధిక వర్షాల వలన చెక్ డాం పై నుండి వాటర్ పారు తుండడం గమనించారు. వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు గ్రామం నుండి పంట పొలాలకు ఈ చెక్ డాం పై నుండి వెళ్లి వస్తారని తెలుసుకొని అధికంగా వర్షాలు కురిసి చెక్ డాం ఓవర్ ఫ్లో అవుతున్నందున చెక్ డ్యాం దాటేటప్పుడు రైతులకు ప్రమాదం కలిగే అవకాశం ఉన్నందున చెక్ డాం పైనుంచి రైతులు వెళ్లకుండా అడ్డంగా ట్రాక్టర్ గాని ఇతర బ్యారికేడ్స్ గాని ఏర్పాటుచేసి నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు.

## డాక్టరేట్ పట్టా పొందిన స్వప్నను సన్మానించిన రామకోటి సంస్థ

- యువతకు, మహిళా లోకానికి స్వప్న ఆదర్శం
- కొనియాడిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు
- కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చున్నారు



**రాయపోల్ ఆగస్టు 20 ప్రజా జ్యోతి** గజ్వేల్ పట్టణానికి చెందిన సిరినేని స్వప్నకు వృక్ష శాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందడం అభినందనీయమని అన్నారు బుధవారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు స్వప్నకు శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన గజ్వేల్ ప్రాంత ఆడబిడ్డకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి వృక్ష శాస్త్రంలో డాక్టరేటు పట్టా రావడం ఆనందంగా వుందని, ఇది మహిళ లోకానికి, యువతకు ఆదర్శం అని కొనియాడారు. విద్యా రంగంలో మరెన్నో పరిశోధనలు చేసి భవిషత్తు యువ తరానికి ఆదర్శం అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వప్న తండ్రి వెంకట్ రెడ్డి సామాజిక కార్యకర్త సాధిక్ పాషా, సంతోష్ పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయాలు స్ఫూర్తితో పనిచేద్దాం



**సిద్ధిపేట( ప్రజా జ్యోతి)** దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తి తో పనిచేద్దాం అని సిద్ధిపేట నియోజక వర్గం ఇంచార్జీ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేట పొన్నాల చౌరస్తా వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి సిద్ధిపేట నియోజక వర్గం ఇంచార్జీ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట నియోజక వర్గం ఇంచార్జీ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీ గారికే దక్కుతుంది అని అన్నారు. రాజీవ్ గాంధీ కలలు సాకారం కావాలంటే రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా కావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గంపమహేందర్ రావు ముద్దం లక్ష్మీ బొమ్మల యాదగిరి కౌన్సిలర్ సాకి ఆనంద్ రియాజుద్దీన్ గయాజుద్దీన్ హర్షద్ నజ్జు వహాబ్ సాయి ప్రతాప్ సంతోష రజిని సన రాజ్ బహదూర్ రెడ్డి పాల్గొన్నారు.

### 50లక్షల రామ నామాలు
## లిఖించిన గందె రమేష్ అభినందనీయం

- నేటి యువతకు ఆదర్శం గందె రమేష్
- 15 సంవత్సరాల రామకోటి లిఖితం అమోఘం
- ఘనంగా సన్మానించిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు



**గజ్వేల్ ఆగస్టు 20 ప్రజా జ్యోతి** రామ నామమే ప్రాణమని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ పిలుపుమేరకు గత 15 సంవత్సరాల నుండి అరక్షణం కూడా వృధా చేయకుండా 50 లక్షల రామ నామాలను లిఖించి రామకోటి సంస్థకు అందించి రామభక్తిని చాటుకున్న సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన యువ భక్తుడు గందె రమేష్. బుధవారం నాడు భద్రాచల సీతారాముల శాలువాతో ఘనంగా సన్మానించి భద్రాచల తలంబ్రాలు దంపతులకు అందజేశారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయన్నారు. 50లక్షల రామ నామాలు గందె రమేష్ లిఖించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. అలాంటి నామాన్ని ప్రతి రోజు తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు ఇతర రాష్టాల భక్తులు కూడా లిఖించి రామకోటి సంస్థకు అందిస్తున్నారని తెలిపారు. శాశ్వతమైనది రామనామం ఒక్కటే అన్నారు. రామకోటి సంస్థ తలపెట్టిన 1000కోట్ల లిఖిత మహా యజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

### బాధిత కుటుంబాలకు
## ప్యాక్స్ ఛైర్మన్ తన్నీరు శరత్ రావు పరామర్శ




**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 20 :** మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ ముక్కిస తిరుపతి రెడ్డి సోదరుడు ముక్కిస బాపురెడ్డి ఇటీవల మరణించగా, ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, బెజ్జంకి పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్ రావు బుధవారం రోజున, బాపురెడ్డి కుమారుడైన వంశీకృష్ణ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అంతకంటే ముందు ఇదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముక్కిస రాజిరెడ్డి ఎడమ చేతికి గాయం కాగా పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట నాయకులు కరివేద దేవేందర్ రెడ్డి ముక్కిస తిరుపతి రెడ్డి, తాడూరి రాంరెడ్డి, పల్లె బాల్ రెడ్డి, చిలువేరు బాల్ రెడ్డి, ముక్కిస జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి



**నంగునూరు( ప్రజా జ్యోతి )** భారీ వర్షాల నేపథ్యంలో వాగుల వద్ద,చెక్ డ్యాంల వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఇలా కలెక్టర్ కే హేమావతి అధికారులకి సూచించారు. నంగునూరు మండలం లో మోయ తుమ్మెద వాగు ఘనపురం గ్రామం, ఖాతా గ్రామంలోని పలు చెక్ డ్యామ్ మరియు లో లెవెల్ వంతెనలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 10 రోజుల నుండి నిరంతరాయంగా నీరు చెక్ డ్యామ్ నుండి ప్రవహిస్తున్నట్లు ఇక్కడ నుండి కోహెడ మండలం మీదుగా లోయర్ మానేరు డ్యామ్ లో నీరు చేరుతుందని రెవెన్యూ సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. వర్షపాతం పెరిగితే లో- లెవెల్ వంతెన పైనుండి నీరు వెళతాయని ఆ సమయం రాకపోకలు నిలిపివేయాలని ఎల్లపుడు మానిటర్ చెయ్యాలని రెవెన్యూ సిబ్బందికి తెలిపారు. అలాగే వంతెన కింది భాగంలో పైప్ లలో గడ్డి తుంగ తొలగించాలని చెత్త చెదారం చేరకుండా చూసుకోవాలని తెలిపారు.

## క్షేత్ర సందర్శనలు



**రాయికోడ్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** మండల వ్యవసాయ అధికారిని సారిక గారు ఖంజమల్పూర్ మరియు మాటూరు గ్రామాల్లోని అధిక వర్షాలకు నష్టపోయిన పంటల క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. క్షేత్ర సందర్శనలో భాగంగా రైతులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం నిన్నటి వరకు కురిసిన వర్షాలకు పత్తి, పెసర,మినుము,మిర్చి మరియు చెఱకు చేలల్లో నీరు ఎక్కువగా నిల్వ ఉండటం కారణంగా ఎరువులను పై పాటుగా వేయటం కంటే స్ప్రే రూపంలో పిచికారి చేయడం ద్వారా ఎరువును పంటకు వేయగలరు, ఎందుకనగా అధిక వర్షాల వలన నేలలో నీటి సాంద్రత ఎక్కువగా ఉండటం మూలాన మొక్క ఎరువులను గ్రహించుకోలేదు కావున పై పాటగా పిచికారీ చేయడం వలన ఎరువులను గ్రహించుకునే సామర్థ్యం పెరుగుతుంది.చేనులో నిలబడి ఉన్న నీటిని కాలువల ద్వారా తీసి 19:19:19 ను ఎకరాకు కేజీ చొప్పున పై పాటుగా పిచికారి చేసుకోగలరు.నానో యూరియా ను ఎకరానికి 500 ఎంఎల్ చొప్పున పిచికారీ చేసుకోవాలి. మరియు ఎండు తెగులు సోకిన యెడల కాపర్ ఆక్సి క్లోరైడ్ ను లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున పిచికారీ చేసుకోవాలి.ఇట్టి కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు శివ కుమార్,నిఖిల్,నవీన్ మరియు రమేష్ లు పాల్గొన్నారు.

## రైతులకు యూరియాను అందించడంలో ప్రభుత్వం విఫలం

- యూరియా బస్తాల కోసం రైతన్నల పడిగాపులు - యూరియా అందించకుంటే రైతుల పక్షాన ఉద్యమిస్తాం
- దౌల్తాబాద్ మండల మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సర్వగారి యాదవ రెడ్డి



**రాయపోల్ ఆగస్టు 20 ప్రజా జ్యోతి.** రైతులకు సమయానికి యూరియా ను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని దౌల్తాబాద్ మండల మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సరు గారి యాదవ రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఎరువుల కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు వెళ్లిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు అంటే రైతులకు యూరియా కొరత సృష్టించడమేన అని ఆయన ప్రశ్నించారు. వర్షాలు కురువడంతో రైతులకు ప్రస్తుత పరిస్థితుల్లో యూరియా ఎంతో అవసరమని. కానీ వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికలు లేకపోవడం వలన రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదని. దౌల్తాబాద్ మండలంలో యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తుందని. వారం రోజులు గడుస్తున్న యూరియాను రైతులకు అందించడంలో అధికారులు వైఫల్యం చెందడం దారుణం అన్నారు.రైతుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి సర్కార్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. రైతుల పట్ల వారికి ఉన్న ప్రేమ అర్థమవుతుందని పేర్కొన్నారు. వానకాలం సీజన్లో రైతులు ఎంత మేరకు పంటలు వేశారో వాటి అంచనాల నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడంలో వ్యవసాయ అధికారులు స్పందించకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ ఎనుకటి రోజులు వచ్చాయని. రెండు బస్తాల యూరియా కోసం క్యూలైన్లు. ధర్నాలు. రాస్తారోకోలు. చెప్పులు. పట్టా పాస్ బుక్కులు లైన్లో పెట్టడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు. ఆచరణకు మించి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు. రైతులకు వరగబెట్టింది ఏమీ లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే రైతులకు పెద్ద పీట వేస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు నేడు యూరియా కొరతా ఉంటే ఏ ఒక్క నాయకుడు రైతుల పక్షాన మాట్లాడకపోవడం దారుణం అన్నారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ నాయకత్వంలో నీళ్లు. నిధులు నియామకాలపై ఉద్యమం చేపట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణలో కోటి ఎకరాల మాగానికి సాగునీరు అందించాలని సంకల్పంతో ప్రాజెక్టు నిర్మిస్తే కాంగ్రెస్ బిజెపి నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉ ఒదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజలకు జీవనాధారం అని . ఆ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ సశ్యామలం అవుతుందని ఆయన పేర్కొన్నారు. రైతాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి రైతులు రాజకీయ సమాధి చేయడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా రైతులకు యూరియా సరఫరా చేయాలని లేని పక్షంలో రైతుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందన్నారు.

## స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కీ గుణపాఠం చెబుతారు

- మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు




**నంగునూరు( ప్రజా జ్యోతి )** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో జిల్లా సీఎం రేవంత్ రెడ్డికి అందాల పోటీ పోయిన శ్రద్ధ రైతులకు యూరియా పంపిణీ పైన మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా, నంగునూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియ కొరతతో రైతులు నానా అవస్తలు పడుతున్నారు.రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం వేస్తే రేవంత్ ప్రభుత్వం అందపాతలానికి తొక్కిందనిరేవంత్ రెడ్డి ప్రభుత్వం కుంభ కర్ణుడిల నిద్రిస్తుంది.నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లో చెప్పులు లైన్ ల పెట్టే పరిస్తితి నుండి-కే సీఆర్ ప్రభుత్వంలో చెప్పు లకు చెక్ పెట్టీ రైతుల చెంతకు యూరియా అందించింది. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది.సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదువడ్లు అమ్మి మూడు నెలలు అయిన రైతులకు 1300 కోట్ల రూపాయలు బోనస్ డబ్బులు ఇవ్వలేదు.రుణమాఫీ పేరిట రైతులను ఎంతకాలం ఉసూరు పోసుకుంటవ్ రేవంత్ రెడ్డి రేవంత్ రెడ్డి ఇచ్చింది.ఏంటి అన్ని ఎగ్గొట్టడం తప్ప-ఏ ఎన్నికలు పెట్టిన కాంగ్రెస్ కు ఆ చేతులేగుణ పాఠం చెపుతాయి. అందాల పోటీలకు మీటింగ్ లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్ లు పెట్టడంల్లేదు.రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి బడేబయ్ చోటబాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారుకాంగ్రెస్ బీజేపీ ఎంపీ లు ఏం చేస్తున్నారు.యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు.51సార్లు ఢిల్లీ వెళ్ళిన రేవంత్ రెడ్డికి యూరియా ఇచ్చి దమ్ములేదు,ఆయనకు ముందుచూపు లేదు.రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ పాలన తెచ్చారు.యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడిక్కడ అడ్డుకుంటాం.రేవంత్ నోరు విప్పితే కేసీఆర్ తిట్టుడు తప్ప ఏం లేదు.వెంటనే రైతులకు యూరియా అందించాలి లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, దువ్వల మల్లయ్య, లింగం గౌడ్, కోల రమేష్ గౌడ్, బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు పద్మ, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలలొద్దిన్ కుమారుడికి రోడు ప్రమాదంలో గాయాలు



**జాహీరాబాద్,ఆగష్టు 20(ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణములో మంగళవారం రోజు రాత్రి కి ఎనిమిది గంటల ప్రాంతంలో హై పాత ఆర్ టి ఓ చెక్ పోస్ట్ నుండి సొంత పనుల నిమిత్తమై వెళు తున్న అసిమ్ మరియూ అరిఫ్ ఇద్దరు కలిసి బైపాస్ దాటుతున్న సందర్భంలో హైదరాబాద్ నుండి మహారాష్ట్ర వైపు వెళుతున్న కారు ఢీ కొనడంతో ఇద్దరు అక్కడే రోడు పై పడడంతో చుట్టు ప్రకన గలవారు సంరోయి హాస్పెటల్ కు తీసుకుని వెళ్లి సయ్యద్ జలలొద్దిన్ కి సమాచారం ఇవ్వడంతో వరు హాస్పెటలకు రావడం జరిగింది. ప్రమాదంలో అసిమ్ గారికి కాలు విరిగింది. తలకు బలమైన గాయలైన మరి ఒకరు అరిఫ్ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఉ స్మానియా హాస్పెటల్ కు రిఫర్స్ చెయ్యడం జరిగింది. ఆయన పరిస్థితి విషమించడంతో డాక్టర్ల పరివేక్షణలో ట్రీట్ మెంట్ జరుగుతుంది. సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మరియూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మరియ ఎమ్మెల్యే కున్నామనేని సాంబశివరావు మరియూ మాజీ రాజసభ సభ్యులు అజీజ్. పాషా సీపీఐ రాష్ట్ర మహాసభలు ఉన్నద్దున వారు రాలేకపోయారు. జలలొద్దిన్ కి ఫోన్లో పరామర్శించాడాం జరిగింది. జాహీరాబాద్ ఎమ్మెల్యే మనిక్ రావు, మొయోద్దీన్ బండి మోహన్, సీపీఐ డివిజన్ కార్యదర్శి కె. నర్సిములు అఫ్జల్, శంకర్, మైనోద్దీన్ జిల్లా సహాయ కార్యదర్శి, ఎండీ.రైమాన్, జిల్లా కార్యవరగా సభ్యులు మైబూబ్ ఖాన్ పర్మశించారు.

### గుంతలు పూడ్చి రోడ్డు
## మరమ్మత్తు చేయించిన మాజీ సర్పంచ్

**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 20 :** బెజ్జంకి మండల కేంద్రం నుండి



కల్లేపెల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో గల మూల మలుపు వద్ద ఇటీవల కురిసిన వర్షాలకు భారీ గుంతలు ఏర్పడంతో మండల కేంద్రం నుండి కల్లేపల్లి, ఇల్లంతకుంట వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను తెలుసుకున్న బెజ్జంకి గ్రామ మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య జేసీపి సహాయంతో ట్రాక్టర్ల ద్వారా మట్టిని తెప్పించి గుంతలు పూడ్చి, రోడ్డు మరమ్మత్తు చేయించారు. కల్లేపెల్లి, ఇల్లంతకుంట వెళ్లే వాహనదారులు, పలువురు గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ రావుల నర్సయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బండి వేణు, సంగ రమేష్, గుండారం పర్శరాములు, చెరుకూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులను పట్టించుకోని ప్రభుత్వం

- ముదిరాజుల అభివృద్ధికి మొండి చేయి
- రాష్ట్రంలో ముదిరాజుల సంఖ్య ఉన్నప్పటికీ అభివృద్ధిలో శూన్యం
- చేప పిల్లల పంపిణీ పై నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం
- జిల్లా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ గాండ్ల కృష్ణ ముదిరాజ్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 20** తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులు ఎక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చేప పిల్లల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తుందని మెదక్ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గాండ్ల కృష్ణ ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.అధిక శాతం ఉన్న ముదిరాజులకే మొండి చేయి చూపిస్తే స్థానిక ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని హెచ్చరించారు. గత ప్రభుత్వం పాలనలో ముదిరాజుల అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి పథకాలతో పాటు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. దీనికి తో పాటు ముదిరాజుల ఎదుగుదలకు చెరువులు, కుంటల్లో చేప పిల్లలు పంపిణీ చేసి ఆదుకుందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో చేప పిల్లల పంపిణీ ఊసే లేదని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు ఉ పాధి కోసం టూ వీలర్స్ వెహికల్, ఫోర్ వీలర్ ఫ్రీగా ఇవ్వడంతో పాటు ఉపాధి పొందడానికి సబ్సిడీ లోన్లు అందజేసింది అన్నారు. మెదక్ జిల్లాలో 308 మత్స్యకార సొసైటీలు ఉన్నాయని ఎంతోమంది చెరువుల మీద ఆధారపడి బ్రతికే మత్స్యకారులు ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మత్సకారులను పట్టించుకోకుండా చేప పిల్లల పంపిణీలో నిర్లక్ష్య ధోరణి వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారుల అభ్యున్నతికి తోడ్పడకుంటే మత్స్యకారులంతా ఎక్కడికి అక్కడ ఆందోళనలు, ధర్నాలు చేపడతామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదివేలకు పైగా మత్స్య సహకార సొసైటీలు ఉ న్నాయని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజుల పట్ల శ్రద్ధ వహించి ముదిరాజుల అభివృద్ధి కోసం చేప పిల్లల పంపిణీ తో పాటు ఉపాధి అవకాశాల కోసం సబ్సిడీ లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెరువు కుంటలు నిండగానే చేప పిల్లల పంపిణీ చేసిందని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో చెరువు కుంటలు పొంగిపొర్లుతున్నప్పటికీ చేప పిల్లల పంపిణీ చేపట్టడంలో నీలి నీడలు కమ్ముకుంటుందని, ఎంతోమంది మత్స్యకారులు చేప పిల్లలపై ఉపాధి కోల్పోయి రోడ్డునపడి పట్టణాలకు వెళ్లి కంపెనీలలో, అడ్డాకూలిలుగా మారుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ముదిరాజుల పట్ల నిర్లక్ష్య ధోరణి వహించకుండా ముదిరాజుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని లేదంటే ముదిరాజులు ఏకమై ఆందోళనలు చేయనున్నట్లు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కనికరించి ముదిరాజులకు ప్రభుత్వ పథకాలు తోపాటు చేప పిల్లల పంపిణీ చేయాలని కోరారు.

## ఏబీవీపీ పరిగి నగర అధ్యక్షులుగా శ్రీనివాస్ ఎన్నిక



**పరిగి, ఆగష్టు 20 (ప్రజాజ్యోతి) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పరిగి నగర అధ్యక్షుడిగా నల్లముసిలి శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు జిల్లా కన్వీనర్ హరీష్ రావ్ ప్రకటించడం జరిగింది. బాల్యం నుండి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్వయం సేవక్గా, విద్యార్థి దశలో ఏబీవీపీ కార్యకర్తగా పనిచేసిన శ్రీనివాస్ను పరిగి పట్టణ అధ్యక్షులు గా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ ఏబీవీపీ విద్యార్థుల హక్కులు, సమస్యలపై అనుక్షణం పోరాడుతూ ఉంటుంది అని అన్నారు. జ్ఞానం శీలం ఏకత అనే ఆదర్శాలతో జాతీయ వాద భావజాలంతో పనిచేస్తుందన్నారు. పరిగిలో కూడా విద్యారంగ సమస్యలపై పోరాటం చేయడం ద్వారా ఏబీవీపీని మరింత బలోపేతం చేస్తాం అని అన్నారు. నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత ఇచ్చినందుకు జిల్లా శాఖకు, విభాగ్ శాఖకు ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు.

## ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చిన ప్రధాని రాజీవ్ గాంధీ

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్,ఆగష్టు 20(ప్రజాజ్యోతి) :** ప్రధానిగా రాజీవ్ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారనీ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం దివంగత మాజీ ప్రధాని రాజీవ్గాంధీ జయంతి నివాళీ వేడుకలు షాద్ నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ... ప్రధానిగా రాజీవ్ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఐటీ, టెలికాం రంగాల పురోగతికి ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్గాంధీ గారు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవలకే అంకితమైందన్నారు. ప్రధానిగా రాజీవ్గాంధీ అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నేతలు అగ్గనూర్ బస్వ%ళి%, చెంది తిరుపతి రెడ్డి, ఇబ్రహీం, రఘు నాయక్,శ్రీనివాస్ యాదవ్, అందే మోహన్ ముదిరాజ్,బాబా అలీ ,బాలరాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,శ్రీను నాయక్,సురేష్ రెడ్డి, వీరశం, నీరటి వాసు, జగదీశ్, సీతారాం,శ్రీనివాస్, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, బచ్చలి నరేష్, తుపాకుల శేఖర్, శేఖర్,మసూద్ ఖాన్,షఫీద్దీన్, సాయి కిరణ్, రాజేష్ గౌడ్,, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోనీ ఎంటర్టైన్మెంట్తో కేబీసీ భాగస్వామ్యం

- భీమ్ పేమెంట్స్ యాప్ ప్రత్యేక 'గోల్డెన్ వీక్'
- అమితాబ్ బచ్చన్తో కలిసి గేమ్ ఆడే అవకాశం
- ఎన్.బి.ఎస్.ఎల్ ప్రతినిధి లలితా నటరాజ్ వెల్లడి




**హైదరాబాద్, ఆగస్ట్ 20 (ప్రజాజ్యోతి) :** నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎన్పీసీఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్(ఎన్.సీ.ఎస్.ఎల్) రూపొందించిన భారత దేశపు స్వదేశీ పేమెంట్స్ యాప్ భీమ్ యాప్, దేశ వ్యాప్తంగా సురక్షితమైన, నమ్మదగిన డిజిటల్ చెల్లింపుల వ్యాప్తిని మరింత విస్తరించడానికి, అత్యంత ప్రసిద్ధ గేమ్షో 'కౌన్ బనేగా కరోడ్పతి(కేబీసీ)' ద్వారా సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్తో భాగస్వామ్యం చేసుకున్నట్టు ఎన్.బి.ఎస్.ఎల్ ప్రతినిధి లలితా నటరాజ్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భీమ్ పేమెంట్స్ యాప్ వినియోగదారుల కోసం మాత్రమే, సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్ తొలిసారిగా ప్రత్యేక వారపతిప్ కేబీసీని అందిస్తోందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న భీమ్ పేమెంట్స్ యాప్ వినియోగదారులకు అమితాబ్ బచ్చన్తో కలిసి గేమ్ ఆడే స్వర్ణావకాశాన్ని అందించడానికి రూపొందించ బడిందన్నారు. 'గోల్డెన్ వీక్' రిజిస్ట్రేషన్-25 సెప్టెంబర్ 1 నుంచి అక్టోబర్ 10 వరకు, ప్రత్యేకంగా భీమ్ పేమెంట్స్ యాప్లో మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా 10 మంది పోటీదారులను ఎంపిక చేస్తారని, వారికి కేబీసీ సెట్లోకి వచ్చి అమితాబ్ బచ్చన్తో గేమ్ ఆడే గోల్డెన్ ఎంట్రీ లభిస్తుందన్నారు. ఈ 10 మంది పోటీదారులతో ఐదు ఎపిసోడ్ల ప్రత్యేక గేమ్ షో వారాన్ని నిర్వహించి, సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్లో ప్రసారం చేస్తారని చెప్పారు.

## నగరంలో 7వ షోరూంను ప్రారంభించిన ఫెనెస్టా



**హైదరాబాద్, ఆగస్ట్ 20 (ప్రజాజ్యోతి) :** ఫెనెస్టా, ప్రీమియం విండోస్, డోర్స్ విభాగంలో దేశంలో అత్యంత నమ్మకమైన బ్రాండ్ ఇన ఫెనెస్టా హైదరాబాద్ నగరంలో కొత్త 7వ షోరూమ్ ను ప్రారంభించినట్లు ఫెనెస్టా బిజినెస్ హెడ్ సాకేత్ జైన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అవిన్యా వరల్డ్ ఎల్ఎల్పి నిర్వహిస్తున్న ఈ షోరూమ్ గచ్చిబౌలిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వినియోగ దారులకు మరింత చేరువ చేయాలనే ఫెనెస్టా లక్ష్యంతో తెలంగాణలో తన రిటైల్ ఉనికిని విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక భవన పరిష్కారాలను కోరుకునే బిల్డర్లకు ఇది ఒక గమ్యస్థానంగా నిలుస్తుందన్నారు.

## ఎరువుల సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం


- యూరియా కోసం రైతు రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి ఏర్పడింది
- మార్పు పేరుతో ప్రజల మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి అవస్థలకు గురిచేస్తుంది
- వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్




**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 20(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి రైతులను అవస్థలకు గురి చేస్తుందని వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గతంలో కెసిఆర్ పాలనలో తెలంగాణలో రైతన్నలకు ఎక్కడ ఇబ్బంది లేకుండా కావాల్సినన్ని ఎరువులు సరఫరా చేయటం జరిగిందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ చెప్పుకుని తిరుగుతూ ప్రజలను, వారి కష్టాలను గాలికి వదిలేసింది. చేతగాని కాంగ్రెస్ పాలనలో రైతుల అవస్థలు అన్ని ఇన్ని కాదని రాష్ట్రమంతటా రైతులకు సరిపడ ఎరువులను సరఫరా చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. భారీ వర్షాలకు ఆరోగ్యాలు పణంగా పెట్టి, ఉదయం నుండి సాయంత్రం దాకా ఇలా రోజుల తరబడి యూరియా కోసం క్యూ లైన్లలో నిలబడిన కూడా యూరియా దొరకక చెప్పుకోలేని కష్టాలు భరిస్తున్నా ప్రభుత్వానికి చలనం లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా... మీ కాళ్లు మొక్కుతా సారూ.. మాకు యూరియా కావాలె అంటూ అటు పోలీసులు ఇటు పిఎసిఎస్ సిబ్బంది కాళ్లు మొక్కుతున్న రైతులు దీనిపై ఏమాత్రం స్పందించకుండా బాధ్యతలు గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఈ వైఫల్యాన్ని కేంద్రం ఖాతాలో వేసి, తప్పించుకొనేందుకు ప్రయత్నిస్తుందని ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అంటూ ప్రశ్నించారు. రైతులకు కేంద్రం నుంచి రావాల్సిన యూరియా కోటాను తీసుకురావడంలో కూడా పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. రైతుల పట్ల నిర్లక్ష్యం మాని ఇప్పటికైనా రైతులకు సరిపడా యూరియా అందించాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రధాన ప్రతిపక్షంగా, వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా హెచ్చరిస్తున్నామని అన్నారు.

## రెండు దేవాలయాల్లో దొంగలు చేతివాటం

### హుండీలాలో నగదు కానుకలను అపహరణ





**యాలాల్ ఆగష్ 20 ప్రజా జ్యోతి :** యాలాల మండలంలో వరుస చోరీల ఎవరైనా పుణ్యం కోసం దేవాలయాలకు వెళ్తారు కానీ ఈ పాపిష్టుల గుడిలకే కన్నం వేశారు దేవాలయాల్లో చేతివాట్టం హుండీలో నగదు అపహరించారు యాలాల మండలంలో రెండు దేవాలయాలు గుర్తు తెలియని దొంగలు వరుస చోరీలు పాల్పడ్డారు ఈ సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది యాలాల మండలం సంఘం పరిధిలో సంగమేశ్వరం పాటు శనీశ్వర దేవాలయాలు ఉన్నారు ప్రతిరోజు ఆలయంలో పూజారి సంగమేశ్వరునికి శనీశ్వరునికి పూజలు నిర్వహిస్తున్నారు భక్తులు కూడా దర్శించుకుంటున్నారు.

అయితే మంగళవారం దేవాలయం మూసివేసిన తర్వాత రాత్రివేళ గుర్తు తెలియని దొంగలు దేవాలయాలు చోరీలకు పాల్పడ్డారు సంగమేశ్వర దేవాలయం శనేశ్వర దేవాలయంలో దొంగతనం చేశారు హాయ్ దేవాలయాల్లో ఉన్న హుండీలను పగలగొట్టారు సంగమేశ్వర దేవాలయంలో సుమారు రూ.70 వేలు శనేశ్వర దేవాలయంలో సుమారు రూ. 50,000 ఉన్నట్లు ఆలయ పూజారి తెలిపారు బుధవారం ఉదయం వచ్చి చూసేసరికి దేవాలయంలో హుండీలు వంశం అయినట్లు గుర్తించారు వెంటనే దేవాలయ చైర్మన్ తో పాటు పోలీసులకు సమాచారం అందించారు విషయం తెలుసుకున్న పోలీసులు దేవాలయానికి సందర్శించి చోరీ ఏ విధంగా జరిగిందనే విధానాలను పరిశీలించారు ఈమెరకు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు మరోవైపు మంగళవారం ఓ ఇద్దరు వ్యక్తులు దేవాలయంలో విక్కి చేసినట్లు ఆలయ పూజారి అనుమానం వ్యక్తం చేశారు.

## మత్తు పదార్థాలతో బంగారం భవిష్యత్ నాశనం చేసుకోవద్దు





- మాదక ద్రవ్యాల నియంత్రణ అందరి బాధ్యత
- విద్యార్థి దశనుంచే అప్రమత్తంగా ఉండాలి
- టోల్ ఫ్రీ నంబర్లు గుర్తించుకోవాలి
- తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి

**తాండూర్ ఆగస్టు 20 ప్రజాజ్యోతి :** తాండూరు పట్టణ శివారులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో బుధవారం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాండూర్ డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం అయన మాట్లాడుతూ కళాశాలల్లోని విద్యార్థులు డ్రగ్స్ ( మత్తు పదార్థాలు) బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రగ్స్ అనేది ఏ రూపంలో నైనా ఉండవచ్చని హెచ్చరించారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండి డ్రగ్స్ను అరికట్టేందుకు పోలీసులకు సహకారం అందించాలన్నారు. విద్యార్థులు, యవ్వన దశలో ఉన్నప్పుడు పెద్దల సూచనలను పాటించకుండా అనేక దురాచారా అలవాట్లకు బానిసలుగా మారుతున్నారని సూచించారు. మాదకద్రవ్యాల బారిన పడి ఎంతో మంది జీవితాలు నాశనం అవుతున్నాయన్నారు. జిల్లా పోలీస్ అధికారుల సూచనల మేరకు విద్యార్థులు ఎలాంటి చెడు వ్యాసనాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వడం కోసం కళాబృందాలను ఏర్పాటు చేసిందని చెప్పారు. ప్రతి ఒక్కరికి చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా పోలీసు అధికారులకు సమాచారం చేరవేయాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ఎటువంటి సమాచారం తెలిసినా కూడ ఈ కింద తెలిపిన టోల్ ఫ్రీ నంబర్లు 100,1908,181,1930లకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో షీటీం ఇన్చార్జి శేఖర్, కళాబృందం సభ్యులు,పాఠశాల ప్రిన్సిపాల్ సరస్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ రాష్ట్ర మహాసభలకు ప్రతినిధిగా గంటి సురేష్ కుమార్



**కొడంగల్ ఆగస్టు 20 ప్రజాజ్యోతి :** హైదరాబాద్ లో నిర్వహించే 20,21,22 తేదీలలో సిపిఐ పార్టీ రాష్ట్ర మహాసభలకు కొడంగల్ నియోజకవర్గ సిపిఐ పార్టీ నాయకులు గంటి సురేష్ కుమార్కు ప్రతినిధిగా అవకాశం లభించిందని సిపిఐ నియోజకవర్గ నాయ కులు గంటి సురేష్ కుమార్ తెలిపారు, బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మహాసభ లకు ప్రతినిధిగా అవకాశం రావడం చాలా సంతో షంగా ఉందని, రాష్ట్ర మహాసభలకు ప్రతినిధిగా ఎన్ను కున్న జిల్లా, రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, రాష్ట్ర మహాసభలలో గత కార్యక్రమాల సమీక్ష, భవిష్యత్తు కార్యక్రమాలతో పాటు నూతన కమిటీ ఎన్నిక జరుగు తుందన్నారు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులతో పాటు, కేంద్ర కమిటీ నాయకులు డి.రాజా, నారా యణ, అజీజ్ పాషా, చాడా వెంకటరెడ్డి, పశ్యపద్మ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ప్రస్తుత ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు తదితర కేంద్ర రాష్ట్ర నాయ కత్వం సభ్యులు, తదితరులు హాజరైనట్లు తెలిపారు.

## హయత్ నగర్లో బొడ్రాయి ప్రతిష్టాపన ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ





**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బొడ్రాయి ఉత్సవ కమిటీ నాయకులు కళ్లెం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ బొడ్రాయి( నాభిశిల ) ప్రతిష్టాపన మహోత్సవ ఆహ్వాన పత్రికను ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంటు సభ్యులు మధుయాష్కి గౌడ్,స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ సామా తిరుమలరెడ్డి లతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రవర్తనే మనకు గౌరవాన్ని తెచ్చిపెడతాయని, బొడ్రాయి ప్రతిష్టాపన అంశంపై ఎవరికైనా బేధాభిప్రాయాలు గాని భిన్నాభిప్రాయాలు గాని ఉంటే కూర్చొని చర్చించుకుని పరిష్కరించుకోవాలన్నారు. హయత్ నగర్ ఆధ్యాత్మికతకు నిలయమన్నారు,ఎన్నో దేవాలయాలు నిర్మించుకొని నిత్యం భగవంతుని సన్నిధికి వెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహించుకొని ఆత్మసంతృప్తి చెందుతున్నారన్నారు. హయత్ నగర్ ప్రాంత ప్రజలు ఏకాభిప్రాయంతో ముందుకు వెళ్లి హయత్ నగర్ ప్రతిష్టను ఇనుమడించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ చాలా సంవత్సరాల తరువాత బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని జరుపుకోవాలనే నిర్ణయాన్ని తీసుకోవడం అభినందనీయమన్నారు. గ్రామాల్లో బొడ్రాయి ప్రతిష్టిస్తే గ్రామానికి మేలు జరుగుతుందని, ఎలాంటి దుష్ట శక్తులు గ్రామాల్లోకి చేరవని ప్రజలు బలంగా నమ్ముతారన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన బొడ్రాయి నాభి శిల ఉత్సవ కమిటీకి ఆయన అభినందన తెలియజేశారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ కులాలకతీతంగా ప్రతి గ్రామంలో ఘనంగా జరుపుకునేది బొడ్రాయి పండుగ అన్నారు. నేడు రాజకీయాలకతీతంగా నాయకులందరూ ఒకచోట చేరి బొడ్రాయి ప్రతిష్ట గురించి సమావేశం ఏర్పాటు చేసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు.బొడ్రాయి ప్రతిష్టాపన ఆహ్వాన పత్రిక ఆవిష్కరణలో స్వల్ప ఉద్రిక్తత ఈ సందర్భంగా హయత్ నగర్ గ్రామానికి చెందిన కొందరు మాట్లాడుతూ హయత్ నగర్ పాత గ్రామంలోని శ్రీ చైతన్య స్కూలు వెనుక వైపు ఉన్న బొడ్రాయిని అది బొడ్రాయి కాదని,దసరా ఉత్సవాలు నిర్వహించే మరో చోట నూతనంగా బొడ్రాయిని ఏర్పాటు చేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారని, అన్ని కులాలకు చెందిన హయత్ నగర్ గ్రామస్తులు ఇక్కడకు వచ్చి భక్తితో పూజలు నిర్వహిస్తారని,100 సంవత్సరాల ముందు ఇక్కడ ప్రతిష్టించిన బొడ్రాయిని మరో చోట ప్రతిష్టించడం ఏంటని ఈ చర్యను తాము అడ్డుకుంటామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,మధుయాష్కి గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా అక్కడ స్వల్ప ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అర్బన్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్,చెన్న గౌని శ్రీధర్ గౌడ్,శ్రీనివాసరెడ్డి, బిజెపి నాయకులు ఉగాది ఎల్లప్ప, శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కళ్లెం సుజాత రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ఎర్ర రవీందర్, పారందస్వామి, పలు పార్టీల రాజకీయ నాయకులు, హయత్ నగర్ గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం..

- హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద మహాధర్నా
- సిపిఎస్ అంతం పిఆర్టియు పంతం




**పరిగి, ఆగష్టు 20 (ప్రజాజ్యోతి) :** జనవరి 1 2004 నుండి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీమ్ ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని ప్రోగ్రెసివ్ రికగ్నైసేడ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ పరిగి మండల అధ్యక్షులు డి బుగ్గయ్య, గౌరవ అధ్యక్షులు ఎండి ఉస్మాన్ అలీ, ప్రధాన కార్యదర్శి వి రాకేష్ ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి పిఆర్ టియు రాష్ట్ర ప్రెసిడెంట్ గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో సిపిఎస్ అంతం గురించి సెప్టెంబర్ ఒకటిన హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పిఆర్ టియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఈ మహా ధర్నా కార్యక్రమం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉంటుందని ఇట్టి కార్యక్రమానికి ఉద్యోగ , ఉపాధ్యాయులందరూ కూడా హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండే ప్రజా ప్రతినిధులైన ఎమ్మెల్యేలకు ఎంపీలకు , పెన్షన్ ఉంటుందని కానీ 30, 35 సంవత్సరాలు ఉద్యోగులుగా సేవలు అందించిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షన్ లేకపోవడం చాలా దారుణమని కాంగ్రెస్ పార్టీ మానుపేస్టోలో పేర్కొన్న విధంగా సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలని, పరిగి మండల పిఆర్టియు అధ్యక్షులు డి బుగ్గయ్య గౌరవ అధ్యక్షులు ఎండి ఉస్మాన్ అలీ, ప్రధాన కార్యదర్శి, వి రాకేష్ ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు.


## జైశ్రీరామ్ గణేష్ మహారాజ్కి జై హైందవ బంధుమిత్రులకు శుభోదయం



**యాలాల్ ఆగస్టు 20 ప్రజా జ్యోతి :** గణేష్ పండుగ వస్తుంది వర్షాలు చాలా కురిసే అవకాశం ఉంది కాబట్టి గణేష్ మండప నిర్వా%వీ%హక్కులకు చిన్న విన్నపం గణేష్ ని తీసుకొని వచ్చేటప్పుడు వెహికల్ పై పిల్లలు ఉండకుండా చూడండి మరియు పైన ఎలక్ట్రిసిటీ వైర్స్ ఉంటాయి కాబట్టి వాటిని తగల కుండా జాగ్రత్తగా తీసుకొని రండి మరియు మనము గణేశునికి ఆగమనం నిర్వహించేట ప్పుడు లైటింగ్ సిస్టం సౌండ్ సిస్టం ఉంటుంది కాబట్టి ఎక్కడైనా ఈ వర్షం కారణంగా షాక్ వచ్చి ఛాన్సెస్ ఉంటాయి కాబట్టి జాగ్రత్తలు పాటించండి మరియు ముఖ్యంగా మంటపాలు ప్లాస్టిక్ కవర్ గానీ లేక టీం షెడ్లు గాని వేయించుకోండి మరియు అక్కడ లైటింగ్ సిస్టం సౌండ్ సిస్టం వైర్లు ఎక్కడ తగలకుండా చూసుకోండి నిమజ్జనం సమయంలో కూడా చాలా జాగ్రత్తలు పాటించి ఉంటామన్న గణేష్ ఉత్సవాలకు భక్తి శ్రద్ధలతో భక్తి పాటలతో జరుపుకున్న ముఖ్యంగా వర్షం కారణంగా కొన్ని కొన్ని జాగ్రత్తలుపాటించుకుంటే జరుపుకుందాం మంటప నిర్వాకులు గమనించవలసిందిగా మనవి ఒక విన్నపం గని మంట పాలలో ఉదయం సాయంత్రం భగవద్గీతను ప్రసారం చేయండి ధన్యవాదాలు హిందూ ఉత్సవ కేంద్ర సమితి సూచనలు పాటించి సహకరించగలరు మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణం రక్షిద్దాం ఇట్లు మీ దేవగిరి రమేష్ కుమార్ హిందూ ఉత్సవ కేంద్ర సమితి సంస్కృతిక ప్రధాన కార్యదర్శిగా తాండూర్.

## ఈ నెల 22న నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటన


- రూ.9 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**తాండూర్ ఆగస్టు 20 ప్రజా జ్యోతి :** తాండూర్ నియోజకవర్గం పెద్దేముల్, యాలాల మండలం లోని వివిధ గ్రామాలలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా ఒక ప్రకట నలో వెల్లడించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దేముల్ మం డలం సిద్దన్నమడుగు తండా, యాలాల మండలం జంటుపల్లి,.పగిడిపల్లి గ్రామాలలో గ్రామపంచాయతీ నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేనున్నట్లు చెప్పారు. అలాగే పెద్దేముల్ మండలం ఇందూర్, బండపల్లి, యాలాల మండలం ముకుందపూర్ గ్రామాలలో అంగన్వాడి నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయను న్నట్లు చెప్పారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పటిన అభివృద్ధి పనులలో భాగంగా తాండూర్ నియోజకవర్గంలో దాదాపు రూ 3 కోట్ల రూపాయలతో 9 గ్రామ పంచాయతీ భవనలు, 11 అంగ న్వాడీ భవ నాలు మంజూ రైనట్లుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా ఓ ప్రకట నలో తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 22 శుక్రవారం రోజు తాం డూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లుగా వెల్లడించారు.

ఈ కార్యక్రమానికి ఆయా మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

## ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..



**పరిగి, ఆగష్టు 20 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పరిగి ఎమ్మెల్యే, డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకుని, యువతకు ప్రేరణగా నిలిచిన నాయకుడిగా గుర్తు చేసుకున్నారు.

## వరదల్లో గల్లంతు అయి మరణించిన కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల టౌన్,ఆగస్టు 20, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలోని టి ఆర్ నగర్ 47, 48 వ వార్డులకు చెందిన హసీనా సమీనా ఆఫ్రిన్ మహిళలు మహారాష్ట్ర నుండి తిరిగి వస్తుండగా ఉద్గిర్ జిల్లా





కేంద్రం సమీపంలో వరదల్లో గల్లంతు అయి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దైవ క్షేత్ర దర్శనాలకు వెళ్లి తిరిగి వస్తున్న సందర్భంలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరం ఉన్నారు.మరణించిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే సహాయంతో పాటు ముఖ్యమంత్రి తో మాట్లాడి ఆర్థిక సహాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటాం భవిష్యత్తులో కూడా ఈ కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.బాబుకు మెరుగైన వైద్యం అందిస్తాం అని తెలిపారు.మరణించిన కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం.వారు చిరు వ్యాపారాలు చేసుకోవడానికి మైనార్టీ వెల్ఫేర్ నుండి రుణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.మరో మహిళ ఆచూకీ కోసం అక్కడి అధికారులతో మాట్లాడి తొందరలోనే ఆ మహిళ ఆచూకీ కూడా తెలిసే విధంగా చర్యలు చేపడతామని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి కుటుంబాలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా రవి,తిరుపతి,సిరాజ్, నాగేంద్ర తదితర నాయకులు ఉన్నారు.

## ధర్మపురి గోదావరిలో వరద ఉధృతిని పర్యవేక్షించిన చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్

ధర్మపురి,ఆగస్టు 20, (ప్రజాజ్యోతి)
గోదావరి నదిలోకి వస్తున్న భారీ వరద దృష్ట్యా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం రోజున ధర్మపురి గోదావరి తీరాన్ని అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ అధికారులకు గోదావరి





పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.గోదావరికి వచ్చే భక్తులు లోపలికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని,ఎల్లప్పుడూ గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని,లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. అలాగే ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే తనకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ దేవాలయానికి ఆనుకొని ఉన్న సులబ్ కాంప్లెక్స్ ను తొలగించండి

రాజన్న సిరిసిల్ల ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి ):
భాజపా పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో భాజపా నాయకులు



బుధవారం మున్సిపల్ కమిషనర్ ని కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా భాజపా పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్ లో ఆవరణలో ఉన్న మైసమ్మ దేవాలయం ను ఆనుకొని పురపాలక సంఘం గతంలో సులబ్ కాంప్లెక్స్ ను నిర్మించింది మైసమ్మ దేవాలయ ఆనుకొని కాంప్లెక్స్ నిర్మించడం భక్తుల మనోభావాలను దెబ్బతీయటమే.మైసమ్మ తల్లి దేవాలయం అత్యంత పురాతనమైన దేవాలయం దర్శనానికి వచ్చే భక్తులు గుడి చుట్టూ ప్రదర్శన చేయడానికి అవసరమైన స్థలం లేక ఇబ్బంది పడుతున్నారు బస్టాండ్ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు పాల్గొన్నారు

# ఇందిరా భవన్ లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

### బిఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ద్వారా 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ
### మంత్రి అడ్లూరి లక్ష్మణ్
### పార్టీ ఫిరాయింపులను అరికట్టడానికి దేశంలో పార్టీ ఫిరాయింపు చట్టాన్ని రూపొందించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ
### మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల,ఆగస్టు 20, (ప్రజాజ్యోతి):
జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్ లో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి.జీవన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపులను అరికట్టడానికి దేశంలో పార్టీ ఫిరాయింపు చట్టాన్ని రూపొందించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ.కలిస్తాన్ ఉగ్రవాదుల చేతిలో ఆనాటి ప్రధాని దేశ సమగ్రత సమైక్యత కొరకు పాటుపడుతున్న సందర్భంగా బలి కావడం ఆ పరిస్థితులలో దేశానికి నాయకత్వం వహించడానికి భవిష్యత్తు ప్రధాని ఎవరు అని యావత్ ప్రజానీకం ఎదురుచూస్తున్న తరుణంలో రాజీవ్ గాంధీ భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టి నవ తరానికి యువతకు ప్రాధాన్యత కల్పించే విధంగా రూపకల్పన చేశారు.భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో ఒక శాంతి కాముక దేశంగా నిలబెట్టే విధంగా సాంకేతిక విద్యకు ప్రాధాన్యత కల్పింప చేయడానికి భారతదేశాన్ని ఆధునిక యుగంలో ముందుకు తీసుకెళ్లడానికి ఆనాడే అడుగులు వేసినటువంటి ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుంది దేశంలోని కోట్లాదిమంది నిరుద్యోగ యువత ఆధారపడుతున్నటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని కల్పింపిప చేయడానికి ఆనాడే సాన్ ఫిట్రోడను సలహాదారుడిగా నియామకం చేసుకొని నాంది



పలకడం జరిగింది.అదేవిధంగా దేశ నిర్మాణంలో యువతకు ప్రాధాన్యత కల్పింప చేయబడే విధంగా 21 సంవత్సరాల వరకు ఉన్న ఓటు హక్కును 18 సంవత్సరాలకు కుదింపు చేసి 18 సంవత్సరాల ప్రతి యువకుడు దేశ నిర్మాణంలో పాత్ర వహించే విధంగా మార్పు తీసుకురావడం జరిగింది అంటే రాజీవ్ గాంధీ అని చెప్పక తప్పదు రాజ్యాంగ నిబంధనలకు కట్టుబడి ఉండే విధంగా ఆనాటి నవభారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చినటువంటి రాజ్యాంగ విలువలను అనుగుణంగా ప్రజాస్వామ్య హక్కులు నిలబెట్టే విధంగా పార్టీ ఫిరాయింపులను అరికట్టడం కొరకు దేశంలో పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని రూపొందించి ఏ పార్టీకి ఎంపికైనటువంటి అభ్యర్థి అదే పార్టీలో కొనసాగే విధంగా పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని 1985లో రాజీవ్ గాంధీ రూపొందించి దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టారు.స్థానిక సంస్థలకు ప్రాధాన్యత కల్పింప చేయబడే విధంగా గ్రామీణ ప్రాంతమే కానీ పట్టణ ప్రాంతమే కానీ కేవలం ఎన్నికలు నిర్వహిస్తేనే సరిపోదు ఎన్నికల నిర్వహణతో పాటు నిధులు కూడా సమకూర్చబడాలనే ఆలోచనతోని ప్రత్యక్షంగా ఢిల్లీ నుండి గల్లీకి నిధులు సమకూర్చబడే విధంగా చట్టంలో మార్పులు తీసుకొచ్చి మనకు కేంద్రం నుండి లభించే గ్రాండ్స్ అన్నిటికీ రూపకల్పన చేసింది రాజీవ్ గాంధీ బలహీన వర్గాలకు స్థానిక సంస్థలలో 33% ఆనాడు రిజర్వేషన్ సౌకర్యం కల్పింప చేయబడే విధంగా మహిళలకు ప్రాధాన్యత కల్పింప చేయబడే విధంగా చట్టంలో మార్పులు చేసినటువంటి ఘనత రాజీవ్ గాంధీ కి దక్కుతుంది.అటువంటి మహాత్ముడు ప్రపంచ శాంతిని కోరడంలో భాగంగా శ్రీలంక మన పోరుగు దేశంలో శాంతిని నెలకొల్పాలని తపనతోని తీసుకున్న చర్యలతో ఏ విధంగా కలుస్తాను ఉగ్రవాదులు ఆనాడు ఇందిరా గాంధీ ని బలి తీసుకోవడం జరిగిందో అదే విధంగా శ్రీలంక ఉగ్రవాదులు రాజీవ్ గాంధీని బలి తీసుకోవడం జరిగింది.దేశ స్వాతంత్రం కొరకు ఎందరో మహానుభావులు ప్రాణాలు త్యాగాలు చేశారు కానీ దేశ స్వాతంత్ర అనంతరం ఈ ప్రజాస్వామ్యత భారతదేశంలో దేశ సమగ్రత కొరకు సమైక్యత కొరకు ప్రాణాలర్పించినటువంటి త్యాగమూర్తులు కేవలం ఇంద్ర గాంధీ రాజీవ్ గాంధీ అటువంటి త్యాగమూర్తులు మనకు ఆదర్శం కావడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గర్వపడాలి.ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ ఆశయాలను కార్యరూపం దాల్పింపచేయడమే మన వంతు బాధ్యత భావించాలి.రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అపాయం ఉన్న లెక్కచేయకుండా దేశ సమగ్రతకు సమైక్యతకు దేశం కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనిది రాజీవ్ గాంధీ ప్రపంచ దేశాలలో భారతదేశం కూడా అగ్రగామిగా ఉండాలని కంప్యూటర్ యుగం సాఫ్ట్వేర్ యుగం గొప్పగా భారతదేశం ప్రపంచ దేశాలకు దీటుగా రాణిస్తుంది అంటే ఆనాడు రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు గొప్ప ఆలోచనతోని కంప్యూటర్ యుగం యొక్క వ్యవస్థను సంస్కరణ చేయడం జరిగింది సాఫ్ట్వేర్ యొక్క వ్యవస్థను అప్పుడే గుర్తించారు.
రాబోయే రోజులలో భారతదేశ దేశాలకు దీటుగా ఉండాలని అదేవిధంగా కమ్యూనికేషన్ వ్యవస్థ ఆ కమ్యూనికేషన్ వ్యవస్థతో భారతదేశం అగ్రగామిగా ఉన్నది.ఈరోజు గ్రామీణ ప్రాంతం స్థానిక ప్రజలతో ఎన్నుకోబడిన సర్పంచ్లకు పూర్తిగా అధికారాలు ఉండాలి కేంద్రం ద్వారా వచ్చే నిధులు నేరుగా గ్రామపంచాయతీ వరకు నిధులు నేరుగా వెళ్లాలని చట్టాన్ని చేసి అధికారమిచ్చిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ.బి ఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ద్వారా 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ.ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ ఈ దేశానికి చేసిన సేవలు మరువలేనివి.ఆరోజు భారీ నీటిపారుదల ప్రాజెక్టులు భారతదేశ ప్రజలకు రైతాంగానికి గొప్ప గొప్ప ప్రాజెక్టులు శ్రీశైలం,శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులు రూపకల్పన చేసిన గొప్ప నాయకులు.ఇందిరా గాంధీ గరీబ్ హటావో రాజీవ్ గాంధీ యువతకు ఆదర్శంగా కంప్యూటర్ వ్యవస్థను ఇతర దేశాలకు దీటుగా భారతదేశం ఉండే విధంగా రూపకల్పన చేశారు.అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉండే విధంగా రాజీవ్ గాంధీ ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి అని అన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 81వ జయంతి

చొప్పదండి, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):
అఖిల భారత కాంగ్రెస్ అగ్ర నాయకులు, రాజనీతిజ్ఞుడు, అతిచిన్న వయసులోనే దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81 వ జయంతి ఘనంగా నిర్వహించారు. చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తుపై దూర దృష్టితో ఆలోచిస్తూ భావితరాల్లో భరోసా నింపేలా ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్న రాజీవ్ గాంధీ దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఐటి, కమ్యూనికేషన్, విద్య , ఆర్థిక, పరిశోధన, పంచాయతీ రాజ్, పరిపాలన, ఎన్నికలు ఇలా పలు రంగాల్లో సంస్కరణలకు రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టగా, నాడు ఆయన వేసిన బీజాలే నేడు మహా వృక్షాలుగా మారి ఆ ఫలాలను మనం అనుభవిస్తున్నామన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా దేశాన్ని నూతన పథంలో




నడిపించేలా రాజీవ్ గాంధీ ముందు చూపుతో తీసుకున్న నిర్ణయాల వల్లనే ఈరోజు మనం అగ్ర దేశాల సరసన నిలబడ్డామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ఆత్మ ఛైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్,ముద్దం తిరుపతి, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్,నెరుమట్ల మల్లేశం, తోడేటి డేవిడ్, మావురపు రాములు,గుంటి స్వరూప, చిలుముల స్వప్న, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, సత్తు శ్రీనివాస్, గడమళ్ళ గంగారం,పెద్ది రాజేందర్,కనుమల్ల రాజశేఖర్, బోడిగే తిరుపతి,బండారి అఖిల్,నూనె చందు, బూస భీమయ్య,సోమిడి శ్రీనివాస్,ఆకుల సురేష్,దొంతి శ్రీధర్ రావు, ఎలుగు రాజేందర్, ఎస్ కె మస్తాన్,నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మానేరు జలాలకు పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్

**కుడి కాలువకు నీటి విడుదల**
**ఎగువ మానేరు ప్రాజెక్ట్ లో రెండు టీఎంసీల నీరు**
**హాజరైన ఎస్పీ మహేష్ బి గితే**

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి)
గంభీరావుపేట మండలంలోని నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్ట్ పూర్తిగా నిండడంతో బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి మానేరు జలాలకు పుష్పాలు సమర్పించి పూజలు నిర్వహించారు ప్రాజెక్ట్ పూర్తి నీటి మట్టం 2 టీ.ఎం.సీ.లు కాగా, పూర్తిగా నిండింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ను కలెక్టర్, ఎస్పీ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ తో కలిసి పరిశీలించారు. ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా 50 క్యూసెక్కుల నీటిని కిందికి వదిలారు.



అప్పర్ మానేరు ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తదితర వివరాలను నీటి పారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ లోకి ఎగువ నుంచి 9500 క్యూసెక్కుల నీరు వస్తుందని, అదే స్థాయిలో కిందికి వదులుతున్నామని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. నీటిపారుదల, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నీటి మట్టాన్నీ ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తూ నీటిని వదలాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్, డీఈ నర్సింగం, డి.వి.హెచ్.ఓ. రవీందర్ రెడ్డి, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ మండపాలకి ఆన్లైన్ తప్పనిసరి

చొప్పదండి, ఆగస్టు 20(బుధవారం):
చొప్పదండి మండలంలో గణేష్ మండపాలను ఏర్పాటు చేసే గణేష్ ఉత్సవ నిర్వాహకులకు భద్రత , బందోబస్తు కోసం ఆన్లైన్ నమోదు తప్పనిసరి అని ఎస్ ఐ నరేష్ రెడ్డి అన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. పోలీస్ శాఖ రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం



మండపం నిర్వహణ , మండపాలకు సంబంధించిన సమాచారం కోసం మాత్రమే రూపొందించినది అన్నారు. ఈ సమాచారం ద్వారా భద్రత , బందోబస్త్ ఏర్పాటు చేయడానికి పోలీస్ వారికి సులువుగా ఉంటుందని తెలిపారు. గణేష్ ఉత్సవ నిర్వహకులు గణేష్ విగ్రహాలను వారి ప్రాంతాలలో ఏర్పాటు చేసే ముందు , ముందస్తు సమాచారం పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటరు లేదా మొబైలు నందు అప్లై చేసుకోవాలన్నారు. అందుకోరకు http://policeportal.tspolice.gov.in/index.htm అనే సైటు నందు వివరాలు పొందుపరిచి అప్లికేషన్ ను పోలీస్ స్టేషన్లో అందజేయాలని సూచించారు.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మకూడదని , ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్న ,నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎస్ ఐ పేర్కొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో విద్యార్థినికి సైకిల్ పంపిణీ

చొప్పదండి, ఆగస్టు 20(ప్రజా జ్యోతి): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చొప్పదండి (బాలురు) లో బుధవారం డబ్ల్యు డి డబ్ల్యు ఎస్ సంస్థ సహకారంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి



స్థానిక బీసీ కాలనీ నుండి తమ పాఠశాలలో చేరిన మిరియాల శైలజ (ఎనిమిదో తరగతి ) విద్యార్థిని కి సైకిల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ డబ్ల్యు డి డబ్ల్యు ఎస్ సంస్థ సెక్రెటరీ జమున సహకారంతో దూర ప్రాంతం నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థినిలకు ఇప్పటికే స్పోర్ట్స్ డ్రెస్సెస్,40 సైకిళ్లు పంపిణీ చేశారని తెలిపారు. తమ సమయాన్ని ఆదా చేసుకొని, ఆర్థిక భారం తగ్గించుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. డబ్ల్యు,డి, డబ్ల్యు,ఎస్ సంస్థ ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో చేరిన 20 మంది విద్యార్థినిలకు కూడా సైకిళ్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అనేక సౌకర్యాలు కల్పిస్తున్న తమ పాఠశాలలో చొప్పదండి పరిసర ప్రాంత విద్యార్థినులందరూ అడ్మిషన్ లు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె. కృష్ణ, కే. సమత పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రఘువీర్ ను పరామర్శించిన ఐఎన్టియుసి బృందం.

సత్తుపల్లి ఆగస్టు20(ప్రజా జ్యోతి).
స్థానిక పట్టణంలో ఐఎన్టీయూసీ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రఘువీర్ ఈపి ఆపరేటర్,జే.వి.ఆర్ ఓసి లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యం



కారణంగా హైదరాబాద్ లో ఆస్పత్రిలో చికిత్స పొంది, సత్తుపల్లి కి వచ్చారు.విషయం తెలుసుకున్న ,కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, ఐఎన్టీయూసీ బృందం సత్తుపల్లి లోని తన స్వగృహంలో కలసి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్,నాగ ప్రకాష్, సీతారామరాజు,ఫిట్ సెక్రటరీలు రామారావు, బాలాజీ,నాగేశ్వరరావు నాయకులు కోటి, రత్నకుమార్,భాను కమల్, తిరుమలరావు,నరేందర్ , సందీప్,మురళి, సదానందం, మున్వర్ ఖాన్, కొప్పుల కుమార్,సాయి ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి సేవలు సమాజానికి ఆదర్శనీయం ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి ఆగస్టు20(ప్రజా జ్యోతి).
ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన భీమిరెడ్డి నాగిరెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయునీ సేవలు సమాజానికి ఆదర్శనీయమని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం కృషి బైపాస్ రోడ్ లో గల వారి స్వగృహానికి ఆమె వెళ్లి,ఉద్యోగ విరమణ



అయిన సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూలు అసిస్టెంట్ గా పనిచేస్తూ,నిత్యం విద్యార్థుల కోసం మంచి రిజల్ట్ రావాలని సపరేట్ క్లాసులు తీసుకొని,విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచి, ఉన్నతమైన విద్యను అందించారని అన్నారు. తన పదవీ విరమణ రోజున విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్, ఒక విలువైన కంప్యూటర్ పాఠశాలకు వితరణగా అందజేశారు. పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ పెంచుకునేందుకు ఆయన ఆలోచన ఆదర్శనీయమని కొనియాడారు. విద్యార్థులు ప్లాస్టిక్ బాటిల్ లో నీళ్లు తాగుతుంటే భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉన్నందున,గమనించిన ఆయన స్టీల్ బాటిల్ ఇవ్వటం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల నరసింహారావు, దొడ్డా శ్రీనివాసరావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, చల్లారి వెంకటేశ్వరరావు, బేతిని శ్రీనివాసరావు, వినుకొండ కృష్ణ, రేజర్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కుటుంబ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## గోదావరి పరివాహక ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి

ఉధృతం అవుతున్న గోదావరి అప్రమత్తంగా ఉండండి

అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి.

అశ్వాపురం, ఆగస్టు 20 ప్రజా జ్యోతి దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్నభారీ వర్షాల వల్ల గోదావరి ఉధృతంగా పెరిగింది. అశ్వాపురంలో గోదావరి పరిహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమతంగా ఉండాలని చేపలవేటకు, ఈతలకు వెళ్ళొద్దని సిఐ అశోక్ రెడ్డి కోరారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా వరద



నీరు ఎక్కువగా రావటంలో భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం పెరిగి 43 అడుగులకు చేరుకుందని గోదావరి ఇంకా పెరిగే అవకాశం ఉన్నందున గోదావరి తీర గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,ఏదైనా సమస్య ఉంటే 100కి కాల్ చెయ్యాలని తక్షణమే పోలీసులు చర్యలు తీసుకుంటారని తెలియజేశారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

ఇల్లందు, ఆగస్ట్ 20, ప్రజాజ్యోతి:
నాటిన ప్రతి మొక్కను తప్పనిసరిగా సంరక్షించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం





మున్సిపల్ పరిధిలోని 12, 13 వార్డులలో ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కలతోనే మానవాళికి మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు. మొక్కలను ఇంటి పరిసర ప్రాంతాల్లో నాటి వారికి రోజు నీళ్లు పోయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పింగళి నరేష్, మడుగు వెంకటలక్ష్మి , రాఘవరపు రాకేష్, నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### భూముల సర్వే పూర్తి చేసి భూ సేకరణ నోటిఫికేషన్ జారీ

### నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై సమీక్షించిన అదనపు కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక నీటిపారుదల ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేసేందుకు ప్రణాళి కాబద్ధంగా పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి నీటి పారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకంలో వివిధ ప్యాకేజీలలో మొత్తం 3778 ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1964 ఎకరాల భూ సేకరణ పూర్తి చేశామని, మరో 1814 ఎకరాల భూ సేకరణ పెండింగ్ ఉందని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకంలో ప్యాకేజి 14, 15 లోని పెండింగ్ భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేయాలని, ప్యాకేజీ 13 సంబంధించి 167 ఎకరాల భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేశామని, సంబంధిత రైతులతో చర్చలు జరిపి సజావుగా జరిగేలా చూడాలని అన్నారు.
ప్యాకేజీ 6 లో 667 ఎకరాల భూమి,ప్యాకేజీ 2 లోని 510 ఎకరాల భూమి ఎంజాయ్ మెంట్ సర్వే, మార్కింగ్ సమాంతరంగా జరగాలని, వీటిని నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేసి నోటిఫికేషన్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.భూ సేకరణ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసేందుకు టైం లైన్ పెట్టుకొని పని చేయాలని అన్నారు. ప్రణాళిక ప్రకారం భూ సేకరణ పూర్తి చేయాలని, ఎంజాయ్ మెంట్ సర్వే, పబ్లిక్ నోటిఫికేషన్



జారీ, అవార్డు జారీ, భూముల బదలాయింపుకు నిర్దిష్ట గడువు పెట్టుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.రాజేశ్వరి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ల్యాండ్ అక్విజిషన్ కలెక్టరేట్ సూపరింటెండెంట్ షాజియా సుల్తానా, ఇరిగేషన్ అధికారులు,ఈఈ బి.అర్జున్ డిప్యూటీ ఈఈ కోటేశ్వర్ రావు, తహసిల్దార్ లు,సంబంధిత అధికారులు,తదిత రులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలి

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక సైబర్ మోసాలకు గురై పోగొట్టుకున్న నగదు బాధితులకు రీఫండ్ చేసే వరకు పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారుల ఆదేశించారు.సైబర్ నేరాలలో బ్యాంక్ ఖాతాలో స్తంభింపజేసిన నగదు ప్రాసెస్ ప్రకారం తిరిగి భాదితులకు (రిఫండ్), అప్పజెప్పే వరకు తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫిరెన్ ద్వారా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సైబర్ మోసాన్ని గుర్తించిన వెంటనే గోల్డెన్ అవర్ లో సైబర్ మోసాన్ని గుర్తించి ఫిర్యాదు చేయడం చాలా ముఖ్యమని అన్నారు. నేరాన్ని సైబర్ సెక్యూరిటీ వెంటనే నివేదించడం వల్ల నిందితుడి బ్యాంకు ఖాతాలు, డిజిటల్ వాలెట్లలో కాజేసిన సొమ్ము మొత్తాన్ని స్తంభింపజేయడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని అన్నారు,తద్వారా బాధితులకు రీఫండ్లను సులభతరం చేస్తుందని అన్నారు.పౌరులకు గణనీయమైన ఆర్థిక నష్టాలను కలిగించే సైబర్ నేరాల నేపథ్యంలో నేషనల్ సైబర్ క్రైమ్



రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఎఫ్ఐఆర్లు నమోదు మొదలు బాధితులకు రీఫండ్లు చేయడంలో సులభతరం అయిన నేపథ్యంలో సైబర్ నేరలకు గురైన బాధితులు 1930 కి కాల్ చేయడం ద్వారా లేదా సైబర్క్రైమ్.గవర్నమెంట్.ఐన్ పోర్టల్లో వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు.అదేవిదంగా అపరిచితులు,సంస్థలతో ఆన్లైన్లో వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు.విభిన్న ఖాతాలకు బలమైన,ప్రత్యేకమైన పాస్వర్డ్లను ఉపయోగించి, వాటిని తరచుగా మార్చుకోవాలని, దుష్పరిమాణాల నుండి రక్షించుకోవడానికి మీ సాఫ్ట్వేర్ మరియు భద్రతా వ్యవస్థలను అప్డేట్ చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఏసీపీ సైబర్ క్రైమ్ ఫణీందర్, సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు, సిఐ స్వామి ఎస్సై విజయ కుమార్ పాల్గొన్నారు.

## పైప్ లైన్ లీకేజీలు లేకుండా సరి చేయాలి

### మంచినీటి సమస్య ఉండవద్దు డ్రైనేజీని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి వీధిలైట్లన్నీ వెలగాలి ప్రజలకు అందుబాటులో ఉండాలి: ఎమ్మెల్యే

ఇల్లందు, ఆగస్ట్ 20, ప్రజాజ్యోతి:
వర్షాకాలం ప్రారంభమైనందున ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చూడాలని, పైప్ లైన్ లీకేజీలు ఉంటే వెంటనే సరి చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డులలో ప్రతి సమస్యకు వార్డు అధికారి, మున్సిపల్ అధికారులు బాధ్యత వహించాలన్నారు. మంచినీటి సమస్య ఉండవద్దని, ప్రణాళిక బద్ధంగా ప్రజలకు మంచినీరు అందించే చర్యలు చేపట్టాలని కోరారు. డ్రైనేజీని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, వీధిలైట్లన్నీ తప్పనిసరిగా వెలగాలని పేర్కొన్నారు. వార్డులలో పిచ్చి మొక్కలు కనిపించవద్దని, గడ్డి మందు చల్లాలని సూచించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రజలు అనారోగ్యానికి గురైతే వారిని వైద్యశాలకు పంపించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. మున్సిపల్ అధికారులు,



సిబ్బంది సక్రమంగా పనిచేయడం లేదని భావన ప్రజల్లో ఉండవద్దని సూచించారు. ప్రతి వార్డులో అన్ని వీధిలైట్లు తప్పనిసరిగా వెలిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. బడ్జెట్ అవసరమైతే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి మంజూరు చేయిస్తానని భరోసా ఇచ్చారు.
వివిధ ప్రాంతాల నుండి విధులకు వచ్చే సిబ్బంది వర్షాకాలం సీజన్ అయిపోయేంతవరకు స్థానికంగానే ఉండాలని కోరారు.
పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, వార్డులలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. బుగ్గ వాగు బ్రిడ్జి వల్ల ఇబ్బందులు పడే ప్రాంతాలలో ముందస్తు చర్యలు చేపట్టాలని, ఆయా ప్రాంతాలలో లైటింగ్ ఏర్పాటు చేసి, సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. తాను త్వరలో మున్సిపల్ వార్డులలో పర్యటిస్తానని ప్రజల సమస్యలు లేకుండా చూడాలని, ఎవరైనా సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటానన్నారు. శుభ్రమైన మంచినీటిని రోజు విడిచి రోజు సరఫరా చేయాలని పేర్కొన్నారు. మిషన్ భగీరథ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు.
వార్డులలో తప్పనిసరిగా బ్లీచింగ్ పౌడర్ చల్లాలని కోరారు. ప్రధానంగా పట్టణంలో కోతులు, కుక్కల బెడద తీవ్రంగా ఉందని, వాటి నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం పంపు కనెక్షన్ ఇవ్వాలని, ఆయా వార్డులలో వార్డ్ ఆఫీసర్ ఆ బాధ్యత తీసుకొని దరఖాస్తులను అధికారులకు అందజేయాలన్నారు. మున్సిపాలిటీలో రోడ్డు మరమ్మత్తులు ఉంటే వాటిని గుర్తించాలని కోరారు. వర్షాకాలం సీజన్ అయిపోయేంతవరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, డిఈ మురళీ, అధికారులు, సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర 4వ మహాసభకు హాజరైన ఇల్లందు నాయకులు

ఇల్లందు, ఆగస్ట్ 20, ప్రజాజ్యోతి:
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా గాజుల రామారంలో ఆగస్టు 20 నుండి 22 వరకు జరగనున్నందున బుధవారం ఇల్లందు సిపిఐ శ్రేణులు హాజరయ్యారు. ఈ మహాసభలకు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 743 మంది ప్రతినిధులు హాజరైనారు. మహాసభలో తొలుత



పతాకావిష్కరణ చేసి, అమరవీరులకు నివాళులర్పించారు. ఈ మహాసభలో ఇల్లందు డివిజన్ నాయకులు, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యుడు మిరియాల రంగయ్య, రాష్ట్ర సమితి సభ్యుడు కె. సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బందం నాగయ్య, పట్టణ, మండల కార్యదర్శులు బాస శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, నాయకులు గుగులోత్ రాంచందర్, బొల్లి కొమరయ్య, కమటం చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండల సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
తిరుమలాయపాలెం మండలానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఊరట కల్పిస్తూ సీఎంఆర్ఎఫ్ నిధులను ప్రభుత్వం అందజేసింది.తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో 54 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాలేరు



నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీను,మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్,బోడా మంగీలాల్,మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి,వున్నం రాజశేఖర్, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు భరోసా కల్పించేలా పలు సంక్షేమ చర్యలు చేపట్టిందని,ముఖ్యంగా వైద్య ఖర్చులు భరించలేని పేదల కోసం సీఎంఆర్ఎఫ్ నిధులను వేగంగా అందజేస్తోందని అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో పేదలకు అండగా నిలబడటం ఒక్కో కుటుంబానికి నమ్మకం కల్పించడం తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.సీఎంఆర్ఎఫ్ సహాయం పొందిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు కష్టకాలంలో అండగా నిలిచిందని కృతజ్ఞతలు తెలిపారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా బాలాజీ

చర్ల, ఆగష్టు 20:(ప్రజా జ్యోతి ):
చర్ల మండలం శ్రీ గణేష్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా గత కొంతకాలంగా పామర్ బాలాజీ విధులు నిర్వహిస్తున్నాడు. అతని పదవీకాలం ముగియడంతో మంగళవారం యూనియన్ సభ్యులందరి సమక్షంలో మీటింగ్ ఏర్పాటుచేశారు. ఆటో యూనియన్ సభ్యులకు ఎటువంటి సమస్యలు వచ్చిన ముందుండి సమస్యలను పరిష్కరించడంలో పామరు బాలాజీ ముందుంటాడని మరల అతనినే యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని భావించిన యూనియన్ సభ్యులు అందరి సమక్షంలో మరో సారి తన సేవలను గుర్తించి యూనియన్ సభ్యులు ఏకగ్రీవంగా పామర్.బాలాజీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీగా ఎన్నికైన మండల నాయకులు గౌరవ అధ్యక్షులు తెల్ల మల్ల అజయ్ కుమార్ ఉపాధ్యక్షులు దనసరి.సంపత్, బాలరాజుల సత్తిరాజు కార్యదర్శిగా కోడిరెక్కల. నాగరాజు, ఉప కార్యదర్శిగా చల్లా. అశోక్ కుమార్, యూత్ ప్రెసిడెంట్ గా కంచర్ల. సతీష్, జంజిరాల తులసీ రామ్ కోశాధికారి కుక్క డప్పు రాంబాబు ట్రెజరర్ రాముల పోతురాజు రమణ పల్లి నరసింహారావు ఎస్డి మున్నా పరవశంకర్ లను యూనియన్ నాయకులుగా ఎన్నుకోవడం జరిగింది. స్టీరింగ్ కమిటీ నాయకులుగా మైపా జోగారావు పొగాకు నరసింహారావు దొంతు ప్రసాద్ కోడి రెక్కల వెంకట్రావు నీలం కృష్ణ పొగాకు సత్తిబాబు రాచకొండ సంజీవరావు వల్లే పోగు విజయ్ చింతలపూడి హరిబాబు ఎస్డీ యాకూబ్ బత్తుల గురునాథం స్టీరింగ్ కమిటీ నాయకులుగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా పామర్. బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వం ఫ్రీ బస్ సర్వీస్ పెట్టడం వలన ఆటో కార్మికులపై పెను భారం పడి ఆటో కార్మికులకు పూట గడవని పరిస్థితి నెలకొందని కావున తక్షణమే ప్రభుత్వం ఆటో కార్మికులను గుర్తించి ఆదుకోవాలని అలాగే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో అడ్డాలకు స్థలం కేటాయించాలని వారు కోరారు నాపై నమ్మకం ఉంచి మరల నన్ను ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు అందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మన యునియన్ సభ్యులకి ఎటువంటి ఇబ్బందులు వచ్చిన వాటిని పరిష్కరించడంలో ముందు ఉంటానని తెలిపారు.



## కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు చట్టాలపై అవగాహన సదస్సు

గద్వాల ఆగస్టు 20(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గద్వాల్ జిల్లా,గోనేపాడు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో (కేజీబీవి)జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ సభ్యులు పాఠశాలను సందర్శించారు.






ఈ సందర్భంగా విద్యార్థినులకు చట్టసంబంధిత అంశాలపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికల హక్కులు,బాల కార్మిక నిషేధ చట్టం, బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం తదితర అంశాలపై వివరంగా తెలియజేశారు. న్యాయ సహాయం పొందే విధానం, లీగల్ ఎయిడ్ సేవలు ఎలా ఉపయోగించుకోవాలి అనే దానిపై స్పష్టతనిచ్చారు. విద్యార్థినులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పలు సందేహాలు అడిగి తగిన సమాచారం పొందారు. ఈ కార్యక్రమం వారి చట్టపరమైన అవగాహనను పెంచడమే కాకుండా,ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందించింది. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ మాట్లాడుతూ,డ్రాప్ఔట్స్ (విద్యార్థుల చదువు మానేసే సమస్య)తగ్గించడమే కాకుండా,పాఠశాల హాజరును పెంచడం అత్యంత అవసరం. పిల్లలు చదువు మానకుండా ప్రతిరోజూ పాఠశాలకు రావడం చాలా ముఖ్యం. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు సమాజం కలిసి విద్యపై అవగాహన కలిగించాలి. విద్యా ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రత్యేక శిబిరాలు,చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి. బాలల హక్కుల గురించి తెలియజేసే కార్యక్రమాలు కూడా ఉపయుక్తంగా ఉంటాయి. ప్రభుత్వం అందించే సౌకర్యాలు,స్కాలర్‌షిప్‌లు, మిడ్‌డే మీల్స్ వంటివి సరైన రీతిలో అమలులోకి వస్తే పిల్లలు పాఠశాలకు హాజరు కావడానికి ప్రోత్సాహం లభిస్తుంది. గ్రామస్థాయి నుండి విద్యాపై సానుకూల దృక్పథం పెంపొందితే తప్పకుండా డ్రాప్ఔట్ రేటు తగ్గి హాజరు శాతం పెరుగుతుంది. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి.రాజేందర్, బి. శ్రీనివాసులు,డి.లక్ష్మణ స్వామి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యాయామ విద్య ఉపాధ్యాయురాలికి డాక్టరేట్

అడ్డాకుల. ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి ) మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కావేరమ్మ పేటలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గా విధులు నిర్వహిస్తున్న వ్యాయామ విద్య ఉపాధ్యాయురాలు శ్రీమతి శారదా



బాయికి ఉస్మానియా యూనివర్సిటీ నుండి వ్యాయామ విద్యలో డాలెక్టరేట్ అందజేశారు. ( ఎఫెక్ట్ ఆఫ్ స్విస్ బాల్ అండ్ ఏరోబిక్ ట్రైనింగ్ అమ్మాంగ్ స్కూల్ గర్ల్ ) అనే అంశంపై పాలమూరు యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీకాంత్ రాథోడ్ గైడ్ ఆధ్వర్యంలో పరిశోధన చేసి డాక్టరేట్ పొందింది. ఇట్టి డాక్టరేట్ పట్టాను తేదీ 19 ఆగస్టు 2025న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ చేతుల మీదుగా డాక్టరేట్ తీసుకోవడం జరిగింది. ఇట్టి డాక్టరేట్ సాధించడం పట్ల జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘ నాయకులు, జడ్చర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు సరదాబాయిని అభినందించారు.

## మేడారం జాతరకు 150 కోట్లు మంజూరు

ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లూ భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

## వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని గొడుగుల పంపిణీకి శ్రీకారం చుట్టిన ఆర్.కే.వై టీం సభ్యులు

శేరిలింగంపల్లి,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి): వర్షాకాలం పురస్కరించుకొని గొడుగులు పంపిణీ కి శ్రీకారం చుట్టిన ఆర్ కే వై టీం సభ్యులు పంపిణీ చేయబోయే గొడుగుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్ లింగంపల్లి డివిజన్,మసీద్ బండ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆర్.కే.వై టీం ప్రధాన కార్యదర్శి గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని పేదలకు పంపిణీ చేయబోయే ఉచిత గొడుగుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి తదనంతరం నిష్కల్, వికాస్ అనే యువకులను కండువా కప్పి భారతీయ జనతా పార్టీ లోని ఆహ్వానించిన..బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని నిరుపేదలకు ఉచిత గొడుగుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గణేష్ ముదిరాజ్ నీ అభినందిస్తూ,అలాగే ఇలాంటి ప్రజా సంక్షేమ,సేవా కార్యక్రమాలలో ఆర్. కే.టీమ్ సభ్యులు ఎల్లప్పుడూ మొదటి వరుసలో ఉంటారని



కొనియాడారు,వీటితో పాటు కాలనీలు,బస్తీలలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా,ఎక్కడైనా సమస్య ఉంది అంటే వెంటనే స్పందించి పరిష్కరించేలా చూడాలని కోరారు, మీకు ఎలాంటి సపోర్ట్ కావాలన్న అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు,అన్ని డివిజన్లలోని నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ లో చేరిన నిష్కల్,వికాస్ లకు శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్,రాజేష్ గౌడ్, జె.శ్రీనివాస్,శివ రాజ్, పాపయ్య,పవన్,రాహుల్, హరి,జిహెచ్ఎంసి పారిశుధ్య సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

## పాడి పశువులతో ఆర్థికంగా వృద్ధి చెందాలి :: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు-20 ( ప్రజా జ్యోతి ) పాడి పశువులను సద్వినియోగం చేసుకొని



పేద కుటుంబాలు ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. గంభీరావుపేట మండలం దేశాయిపల్లి గ్రామంలోని ప్రగతిభవన్ లో 17 మంది ఎస్సీ లబ్ధిదారులకు ఒక్కరికి 2 చొప్పున మొత్తం 34 పాడి పశువులను కలెక్టర్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రస్తుతం పంపిణీ చేసే పశువులకు డెలివరి తర్వాత 12 నుంచి 15 లీటర్ల పాలు అందిస్తాయని, ఎస్సీ లబ్ధిదారులకు నేడు 2 పశువులను సబ్సిడీపై అందిస్తున్నామని, వీటిని వినియోగించుకుంటూ ఆర్థికంగా ప్రజలు ఎదగాలని, 2 పశువులను క్రమం పద్ధతిలో 10 పశువుల స్థాయికి పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.
పశువులకు సంబంధించి డైట్ చార్ట్ తెలుగు లో తయారు చేసి లబ్ధిదారులకు అందించాలని పశు వైద్యాధికారిని ఆదేశించారు.
నేడు 17 మంది లబ్ధిదారులకు ఇక్కరికి 2 చొప్పున 34 పశువులు పంపిణీ చేస్తున్నామని భవిష్యత్తులో ప్రతి మండల స్థాయిలో ఇటువంటి కార్యక్రమంలో నిర్వహిస్తామని తెలిపారు. హర్యానా నుంచి వచ్చిన పశువులు స్థానికంగా అలవాటు పడడానికి వారం రోజులు సమయం పడుతుందని వెల్లడించారు. సబ్సిడీతో పంపిణీ చేసిన పశువులను బయట అమ్మడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి పశువుకు భీమా సౌకర్యం కూడా కల్పించామని తెలిపారు. పశువుల ద్వారా రోజూ 2000 రూపాయల వరకు ఆదాయం లభిస్తుందని అన్నారు. హర్యానా పశువులను తీసుకుని రావడంతో కృషి చేసిన వెటర్నరీ అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. వర్షాకాలంలో పచ్చి గడ్డి బాగా దొరుకుతుందని, వీటిని వినియోగించుకుని పశువులకు మంచి ఆహారం అందించాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసిన పేద కుటుంబాలకు పశువులు పంపిణీ చేస్తున్నామని అన్నారు.బర్రెలకు ఆరోగ్యపరంగా, బీమా, వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.
ప్రభుత్వ డైరీలకు లబ్ధిదారులు పాలు పోయాలని ఆయన సూచించారు.
పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని, లేగ దూడలకు పాలు కొంత వదిలి మిగిలినవి పిండుకోవాలని , లేగ దూడల పోషక లోపాలు రాకుండా చూసుకుంటే మంచి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. రవీందర్ రెడ్డి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, పశు వైద్యాధికారి అంజి రెడ్డి, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తాము మద్దతిస్తామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

## తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం

దగ్గర్నుంచి ముఖ్యమంత్రిని, మంత్రులను తమ పదవుల నుంచి తొలగించే మూడు కీలక బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులను ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లులు రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టే సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కొంత మంది ప్రతిపక్ష ఎంపీలు ఆ బిల్లు ప్రతులను చింపేసి అమిత్ షా వైపు విసిరేశారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గుజరాత్ హోం మంత్రిగా ఉండగా అమిత్ షా కూడా అరెస్ట్ అయ్యారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ విమర్శించారు. ఆ విమర్శను అమిత్ షా ఖండించారు. అరెస్ట్‌కు ముందే తాను తన పదవికి రాజీనామా చేశానని తెలిపారు. కోర్టు నిర్దోషిగా ప్రకటించిన తర్వాతే తిరిగి ప్రభుత్వంలో చేరానని స్పష్టం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందితే నేర చరిత్ర ఉన్న నేతలకు కష్టకాలం మొదలైనట్టే. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి 30 రోజుల పాటు- జైలు జీవితం గడిపితే ప్రధాన మంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. కనీసం ఐదేళ్ళ శిక్ష పడే నేరానికి పాల్పడి, 30 రోజులు జైలు జీవితం గడిపిన వ్యక్తి 31వ రోజు వారి పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. తీవ్ర గందరగోళం మధ్య లోక్‌సభ వాయిదా పడింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలు పెచ్చు మీరిన వేళ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు - 2025'ను కేంద్ర ఐటీ-, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం.. ఈ - స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం, ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. అలాగే యువత, కుటుంబాలను ఆర్థిక, మానసిక, సామాజిక ముప్పుల నుంచి రక్షించడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకు వస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఫాంటసీ స్పోర్ట్స్, రమ్మీ, పోకర్ వంటి గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. ఈ - స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటు-కు మార్గం సుగమం అవుతుంది. సోషల్, విద్యా గేమ్స్ అభివృద్ధికి కేంద్రం మద్దతు తెలుపుతోంది. తద్వారా భారతీయ విలువలతో గేమ్స్ ప్రోత్సాహం అందిస్తుంది. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, లావాదేవీలు నిషేధం - బ్యాంకులు, పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ చేస్తారు. కేంద్ర స్థాయిలో ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ- ఏర్పాటు-కు సంసిద్ధత. నిబంధనల ఉల్లంఘనకు జైలు శిక్షలు, రూ. కోట్లాది జరిమాన విధిస్తారు. డిజిటల్ ఇండియాలో సమతుల్యత, వినూత్నతకు ప్రోత్సాహం, సమాజ రక్షణకు ఈ బిల్లు పాటు-పడుతుందని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

## సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు. వారి నిరసనలతో పార్లమెంటు దద్దరిల్లుతోంది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హౌస్‌లోకి బ్యానర్లు, ప్లకార్డులను తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోరారు. చర్చలు సజావుగా సాగేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని స్పీకర్ కోరారు. ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభకు అంతరాయం కలిగిందని స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సందర్భంగా చెక్క కర్రలతో కట్టిన బ్యానర్లు సభలో సముచితం కాదు. మీలో చాలామంది నినాదాలు చేస్తారు, కర్రలు, ప్లకార్డులు, బ్యానర్లు తీసుకువస్తారు. కానీ వీటిని ఇలా సభకు తీసుకురావడం తగిన చర్య కాదు. మీరందరూ రాజకీయ పార్టీలకు చెందినవారు కాబట్టి.. మీరు సభకు సహకరించాలి అని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

## పేదోడి ఇంటి జాగా కోసం భూముల కోసం రాజకీయాలు చేయొద్దు: జాన్ వెస్లీ

భిక్కనూరు ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలం లో రాష్ట్ర సిపిఎం



కార్యదర్శి జాన్ వెస్లీ మంగళవారం రాత్రి 7 గంటల సమయంలో అంతంపల్లి చైతన్య నగర్ లలో గల కాలనీలలో నివాసం ఉంటున్న నిరుపేదల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నాడు. వారు నివాసం ఉంటున్న ఇండ్లను, కాలనీని స్వయంగా ఆయనే తిరుగుతూ పరిశీలించాడు.అక్కడి స్థానికులు మాట్లాడుతూ...మాకు బాండెడ్ లేబర్ గుర్తించి రెండు ఎకరాల భూమి ఇస్తామని, ఇల్లు ప్లాట్ ఇస్తామని చెప్పి, ఇక్కడికి తీసుకువచ్చి భూములు ఇవ్వలేదని, ఇచ్చిన భూమిని సైతం తిరిగి తీసుకున్నారని ఆయన దృష్టికి ప్రజలు తీసుకెళ్లారు.దీనికి స్పందించిన ఆయన ..రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి బండర్ లేబర్ గా ఉన్నటువంటి వీరికి ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇది బాండెడ్ లేబర్ హక్కు అని వారి పట్ల పార్టీలకతీతంగా అందరూ సుముఖంగా ఉండాలని ,పేదోడి ఇంటి జాగా కోసం, భూముల కోసం రాజకీయాలు చేయొద్దని హెచ్చరించారు.ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తానే లేఖ రాస్తానని మీరు ధైర్యంగా ఉండాలని, ఎర్రజెండా మీకు అండగా ఉంటుందని ,ఈ పోరాటంలో మీరే గెలుస్తారని జాన్ వెస్లీ తెలిపారు.అనంతరం జంగంపల్లి గ్రామం మల్లు స్వరాజ్యం కాలనీ రాత్రి 8 గంటల సమయంలో సందర్శించారు.జోరు వానలో కూడా ఆయన ఇంటింటికి వెళ్లి అందరి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వం 2008లో తమకు పట్టాలు ఇచ్చినప్పటికీ కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం నేషనల్ హైవే కు



ఆనుకొని ఉన్న విలువైన భూమిని కబ్జా చేయడానికి కుట్ర పన్నుతూ వి డి సి పేరుతో ఈ పోరాటంలో పాల్గొన్న మాపై జరిమాణాలు విధిస్తున్నారని ,కరెంటు సౌకర్యం లేనప్పటికీ అంధకారంలో ఉంటూ పాములు ,తేళ్లతో సహవాసం చేస్తున్నామని ఆయన దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు.జంగంపల్లి ప్రజల పోరాటం అభినందనీయమని అధైర్య పడవద్దని, మీకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని, ఎర్ర జెండా ఉద్యమాలు పోరాటాలు ఎక్కడ ఓడిపోలేదని ,హిట్లర్ లాంటి నియంతలను చూసింది, తెల్లదొరలను చూసింది, ఎంతోమంది రాజులు, రాజ్యాలను, ఉదండులను ఎదిరించిన ఎర్రజెండా మీకు అండగా ఉంటుందని అలుపెరుగని పోరాటాలు చేయాలని ప్రభుత్వంతో మేము మాట్లాడతామని ఆయన అన్నారు.ఆయన వెంట పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆర్ వెంకట్ రాములు, జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్, కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు ఉన్నారు.

## కూకట్‌పల్లిలో ఎకరా 70 కోట్లు

నోటిఫికేషన్ ఇచ్చింది. బుధవారం నాడు ఆన్ లైన్ పారదర్శకంగా నిర్వహించిన వేలం పాటలో దేశ వ్యాప్తంగా పేరుగాంచిన గోద్రేజ్ ప్రాపర్టీస్, అరబిందో, ప్రెస్టీజ్ అశోకా బిల్డర్స్ సంస్థలు పాల్గొన్నాయని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ వి.పి. గౌతం తెలిపారు. సుమారు మూడున్నర గంటల పాటు- నిర్వహించిన ఈ వేలం పాటలో ఎకరాకు రూ .40 కోట్లు- కనీస ధరగా నిర్ణయించగా, బిడ్డర్లు 46 సార్లు ధరను పెంచుతూ వేలంలో పాల్గొన్నారు. ఈ వేలం పాటలో ఇందులో గోద్రేజ్ సంస్థ అత్యధికంగా ఎకరానికి 70 కోట్లు- చెల్లించడానికి ముందుకు వచ్చి భూములను దక్కించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ భూముల విక్రయం ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ 547 కోట్ల మేర ఆదాయం సమకూరింది. ఇలా భూముల విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని పేద, మధ్య తరగతి వర్గాలకు ప్రయోజనం కల్గించే గృహ నిర్మాణ పథకాలకు వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కు చెందిన టౌన్ షిప్ లలో అసంపూర్తిగా ఉన్న బహుళ అంతస్థుల భవనాల (3 టవర్లు) విక్రయం ద్వారా ప్రభుత్వానికి 70.11 కోట్ల ఆదాయం వచ్చింది. నగర శివార్లలోని పోచారం టౌన్ షిప్ లో మొత్తం 194 ఫ్లాట్లు- ఉన్న రెండు టవర్లను (112 ఫ్లాట్లు-, 72 ఫ్లాట్లు-), గాజుల రామారం లోని 112 ఫ్లాట్ లు ఉన్న ఒక టవర్ ను బుధవారం నాడు లాటరీ ద్వారా కేటాయించారు. పోచారంలోని



నిర్మాణాలకు చదరపు అడుగుకు రూ 1650/ధరను, గాజులరామారంలోని వాటికి రూ 1995 /ను నిర్ణయించారు. ఇందులో భాగంగా పోచారంలో 72 ఫ్లాట్లతో అసంపూర్తిగా ఉన్న టవర్ ను ఎన్ టి పిసి ఎంఎ÷-లాయిస్ అసోసియేషన్ కు రూ.13.78 కోట్లకు, 122 ఫ్లాట్లు- ఉన్న మరో టవర్ ను గాయత్రీ ఎడ్యుకేషన్ అండ్ కల్చరల్ ట్రస్టు వారికి రూ30 కోట్ల మొత్తానికి లాటరీ ద్వారా కేటాయించారు. అలాగే గాజులరామారం లోని 112 ఫ్లాట్లతో అసంపూర్తిగా ఉన్న టవర్ ను ఎఫ్ సి ఐ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారికి రూ. 26.33 కోట్ల మొత్తానికి కేటాయించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industri
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967